Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం 8 జనవరి 2025 / సంపుటి: 24 సంచిక: 06 పేజీలు: 12 వెల: రూ.4.00

TELANGANA & ANDHRA PRADESH





## ఫ్యూచర్ సిటీ ,శామీర్ పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలపై చర్చించిన సీఎం

- సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు



హైదరాబాద్ , జనవరి 7: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి మిగతా 2లో..

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, జనవరి7 : భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ మిగతా 2లో..

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్



- అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

*దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు.*

హైదరాబాద్,జనవరి7 : కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త మిగతా 2లో..

## కెటిఆర్‌కు ఇడి మరోమారు నోటీసులు

- 16న విచారణకు రావాలని ఆదేశం



హైదరాబాద్,జనవరి7 : ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో మిగతా 2లో..

## కాటారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

### చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు,అదేవిధంగా శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ పనులు ప్రజల అవసరాలను తీర్చడంలో కీలకంగా ఉంటాయని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్




న్యూఢిల్లీ, జనవరి 7 : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర




## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

- నేడోరేపో విచారణకు వచ్చే అవకాశం

హైదరాబాద్,జనవరి7 : ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం



విశాఖపట్టణం,జనవరి7 : విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర

## కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

- ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎలా చేశారు
- విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం
- ఈ లావాదేవీలపై లోతుగా విచరణ జరగాల్సిందే
- క్వాష్ పిటిషన్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- గ్రీన్‌కో సంస్థలపై ఎసిబి దాడులతో కూపీ లాగే యత్నాలు



హైదరాబాద్,జనవరి7 : ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ , దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మిగతా 2లో..

## ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

- పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
- ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
- రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు మిగతా 2లో..

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

మిగతా 2లో..




కుప్పం,జనవరి7 : మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- తలుచుకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి



మిగతా 2లో..

హైదరాబాద్,జనవరి7 : బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి..)

## ఫ్యూచర్ సిటీ ,శామీర్ పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలపై చర్చించిన సీఎం

చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళ వారం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం – ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్ – శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్ – మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలి. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి.శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలి. అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి.జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలి. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు,సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కుసుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ,ఎల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటిషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓజీఏసీ కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత పదేళ్ల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలను సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కాపాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్నీ బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్ళు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఐదేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చెప్పే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గతమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భూభారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేదా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్ఎండీఏ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా.. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్ దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటిషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇక ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు. ప్రస్తుతం మేము NOC పొందిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించబడిన వాహనాల విషయంలో దామాషా ప్రకారం లైఫ్ టాక్స్ రీఫండ్ చేస్తున్నాము అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,జనవరి7(ఆర్ఎన్ఎ): బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదురి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రిక్తులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు. తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దుర్మార్గకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు.

దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదో తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ ని రిట్ చేస్తేయం అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలు బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం బీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం బీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏసీజీఐఎస్ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పౌడి తయారీ) భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్ల జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజ్ పర్సులను, జీఎస్ హెచ్11– ఎన్డీబీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

## కెటిఆర్‌కు ఇడి మరోమారు నోటీసులు

వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.



# చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

## సంపాదకీయం

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్పో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్పో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్పో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను



ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

### స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం

### ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన

### సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్

హైదరాబాద్,జనవరి7 : తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన





పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది.20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

### సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం

### అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్

వాషింగ్టన్,జనవరి7 : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం



చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు.అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జటిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ÷-లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్ గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి' అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టీ స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు.



# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

### నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన

విశాఖపట్టణం,జనవరి7 : రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల పక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ పక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## గరికపాటిపై అభ్యంతరక ప్రచారాలు

### చట్టప్రకారం చర్యలు తప్పవని బృందం హెచ్చరిక

హైదరాబాద్,జనవరి7 : ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

# డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## ఢిల్లీ లో జరిగిన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం

హైదరాబాద్ , జనవరి 7:
మంగళవారం న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన జరిగిన 42 వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు, సమావేశంలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త మోటార్ వెహికల్ చట్టం





సవరణలు, EDAR/IRAD వంటి రహదారి భద్రత సమస్యలు , వాహన్ సారథి , ఫేస్ లేస్ లావాదేవీలు తదితర అంశాలపై చర్చ లో ఆయన పాల్గొన్నారు,ఢిల్లీలో ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించిన రవాణా శాఖ మంత్రుల బృందం.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు భాగంగా ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీ లు తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.వాహనం & సారథి ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 30 న జీవో తీసుకొచ్చిందిసారథి వాహన్ సాఫ్ట్‌వేర్‌లను అమలు చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. సారథి డేటా పోర్టింగ్‌తో పాటు డ్రైవర్ లొకేషన్‌లో సారథిని ప్రారంభించిన తర్వాత వాహనం యొక్క డేటా పోర్టింగ్‌ను ప్రారంభించాలని ఎన్ఐసీ ను అభ్యర్థించింది.సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంల పరిక్షించిన తర్వాత సారథి అప్లికేషన్ మే 2025 మొదటి వారంలో వాహన్ సారథి రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం గత సెప్టెంబర్ 30 బ స్క్రాపింగ్ పాలసీ తీసుకొచ్చింది.వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (RVSF) మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు (ATS ) అమలు చేయడం ద్వారా వాహనాల జీవిత కాలాన్ని దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం. 2 RVSF కేంద్రాలుఆమోదించబడ్డాయి. ఇతర దరఖాస్తులు పరిగణించబడుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 37 ATS (ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్)సౌకర్యాల కోసం 296 కోట్లు ఖర్చు చేయనున్నారు.కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయి. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల వ్యవధిలో 2026 డిసెంబర్ 31 వరకు రాయితీ లు వర్తించున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, చిన్న వయస్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్మెంట్ నిర్ణయించింది. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి. ఈ జాతీయ రహదారి భద్రతా మాసంలో ఈ చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేయనున్నారు. CMV నిబంధనల ప్రకారం రిఫ్లెక్టివ్ టేప్‌ల అనుబంధాన్ని డిపార్ట్మెంట్ నిర్ధారిస్తోంది. అన్ని రవాణా వాహనాలు రిఫ్లెక్టివ్ యొక్క తయారీదారులతో అతికించబడి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి టేప్‌లు మరియు సమర్థవంతంగా పర్యవేక్షించడానికి, మెరుగైన రహదారి భద్రతను నిర్ధారించడం కోసం తాజా సాంకేతికతలను అధ్యయనం చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ టూల్స్ ఉపయోగించి మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేయబడుతుంది. వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుంది మరియు ఈ-చలాన్‌ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులను గుర్తించడం మంత్రి ప్రభాకర్ తెలిపారు,రాష్ట్రంలోని మొత్తం 21 డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు పారదర్శకంగా మరియు సాంకేతికతతో నడిచే పరీక్ష కోసం ఆటోమేషన్ కోసం ప్రణాళిక చేయబడుతున్నాయని మంత్రి తెలిపారు,అన్ని నమోదిత వాహనాలకు 100% హెచ్ఎస్ఆర్పి (హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్) SIAM పోర్టల్ సహాయంతో 01-04-2019 కి ముందు రిజిస్టర్ చేయబడినపాతఉపయోగించబడిన వాహనాలపై హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్పి) అతికించడంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకుసమర్పించబడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించడం జరుగుతుంది. ప్రమాదం జరిగే ప్రదేశాల చుట్టూ ట్రామా కేర్ యొక్క అదనపు ఆసుపత్రుల ఎంప్యానెల్మెంట్ కోసం ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని మంత్రి తెలిపారు, మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని రవాణా శాఖ సేకరించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్నందున డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్లు కొత్త %ూx%% నిబంధనలను ప్రవేశపెట్టడానికి ముందు, రాష్ట్రంలో తిరుగుతున్న ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సుల నుండి ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ. 83 కోట్ల పన్ను ఆదాయం వచ్చేది, ప్రస్తుతం ఆల్ ఇండియా టూరిస్ట్ వాహనాల ద్వారా దాదాపు రూ. 23 కోట్లు మాత్రమే అందుతోందని చెప్పారు,తెలంగాణలో జీవిత పన్ను చాలా రేట్లు మోటారు సైకిళ్లకు 12%, వాహనం ధరను బట్టి కార్లకు 13% నుండి 18% వరకు ఉంటాయని చెప్పారు,%ఓ% సిరీస్‌లో ప్రతిపాదించబడిన జీవిత పన్ను చాలా తక్కువగా ఉంటుంది, అంటే 12% వరకు మాత్రమే, మరియు దామాషా పన్ను కూడా 2 సంవత్సరాలు మాత్రమే వసూలు చేయబడుతుంది. 2 సంవత్సరాల తర్వాత మరియు ప్రభుత్వ సేవ నుండి పదవీ విరమణ చేసిన వారి నుండి మరియు ఒక ప్రైవేట్ కంపెనీ నుండి మరొక కంపెనీకి లేదా విదేశాలకు బదిలీ చేయబడిన ఉద్యోగుల నుండి పన్ను చెల్లింపును పర్యవేక్షించడం కష్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు, ప్రస్తుతం మేము NOC పొందిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించబడిన వాహనాల విషయంలో దామాషా ప్రకారం లైఫ్ టాక్స్ రీఫండ్ చేస్తున్నాము అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# 95కు చేరిన భూకంప మృతులు

## భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు

న్యూఢిల్లీ,జనవరి7 :
నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

# పార్ముాలా కార్ కేసులో ఎపిలో లింకులు

## మచిలీపట్నంలో ఎసిబి సోదాలు



అమరావతి,జనవరి7 :
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటు న్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏస్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు. మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారుల బృందం తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏసీబీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చలమశెట్టి సునీల్‌కు చెందిన గ్రీన్కో అనుబంధ సంస్థ అని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. చలమశెట్టీ సునీల్ జన్మస్థలం కృష్ణా జిల్లా మచిలీపట్నం. సునీల్ తల్లి వెంకటలక్ష్మి గతంలో బందర్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ నుంచి ఉదయాన్నే ఏసీబీ బృందం అధికారులు వచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకే తాము సోదాలు చేస్తున్నామని తెలంగాణ ఏసీబీ అధికారులు తెలిపారు.

# సతీసమేతంగా ఆమ్‌ఆద్మీ పార్టీలోకి బీఎస్పీ నేత

న్యూఢిల్లీ, జనవరి 7 :
దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.




# అంగన్ వాడి సూపర్వైజర్లకు 20 ఇ స్కూటర్ల పంపిణీ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
జనవరి 07 తారా జ్యోతి
మల్హర్ మండలం, కొయ్యూరు గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను, అంగన్వాడీ సూపర్ వైజర్లు కు ఈ సి ఐ ఎల్ సీఎస్ఆర్ నిధులతో ఎలక్ట్రానిక్ స్కూటీలను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ అంబులెన్స్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.అనంతరం యాస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లకు ఎలక్ట్రానిక్ స్కూటీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ సిబ్బంది సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ కేంద్రాల ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లకు స్కూటీ లు అందచేస్తున్న ట్లు తెలిపారు. మల్హర్ మండలానికి 5, భూపాలపల్లికి 15 స్కూటీ లు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హర్ మండల పరిధిలో 227 అంగన్వాడీ కేంద్రాలున్నాయని అన్ని కేంద్రాలను కవరు చేయాలని ఆయన సూచించారు. అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమం లో సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల వెతలు

ప్రధాని మోదీయే కాళ్లు కడిగినా.. మారని బతుకులు

పెరగని వేతనాలు.. పర్మినెంట్ కాని ఉద్యోగాలు

కనీస సౌకర్యాలకూ కటకటే



ప్రయాగ్‌రాజ్ జనవరి 7 :
అది 2019వ సంవత్సరం ఫిబ్రవరి నెల. అంటే సుమారు ఐదు సంవత్సరాల నాటి మాట. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఆ దృశ్యాన్ని చూసి అందరూ తన్మయత్వంతో పులకించిపోయారు. ఇప్పు డు మరోసారి కుంభమేళా వస్తోంది. నాటి కుంభమేళాలో మోదీ చేత కాళ్లు కడిగించుకుని పట్టరాని ఆనందంతో ఉబ్బి తబ్బిబైన పారిశుధ్య కార్మికుల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చోటుచేసుకోలేదు. అదే కుల వివక్ష. చాలీచాలని జీతాలు.. తమ్మిళ్లే ఉడే ఉద్యోగాలు. వేతనాలు పెంచాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని అరచి గీపెడుతున్నా వారి మొర ఆలకించే నాథుడే కరువయ్యాడు.శక్తివంతుడైన నేత కాళ్లు కడిగినా: 2019 కుంభమేళాలో మోదీ ఐదుగురు పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఇప్పుడు వారిలో ముగ్గురు మళ్లీ కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. ఆ నాటి నుండి తమ జీవితాల్లో వచ్చిన గొప్ప మార్పులేవీ లేవని కర్నాకు చెందిన జ్యోతి మెహ్తార్ వాపోయారు. 'దేశంలో అత్యంత శక్తివంతుడైన నాయకుడు మా కాళ్లు కడిగారు. అయినా మా పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతి అభిప్రాయంతో మరో ముగ్గురు కార్మికులు కూడా ఏకీభవించారు. కుంభమేళా సమయంలో ఒకే గదిలో తలదాచుకున్న వీరందరి పాదాలనూ నాడు మోదీ కడిగారు. వీరంతా దళితులే. మోదీతో కాళ్లు కడిగించుకున్న కార్మికుల్లో ఉత్తరప్రదేశ్‌లోని బందాకు చెందిన ప్యారేలాల్, నరేష్ కుమార్, చౌబీ, సంభాల్‌కు చెందిన హోరీ లాల్, ఛత్తీస్‌గఢ్‌లోని కర్నాకు చెందిన జ్యోతి మెహ్తార్ ఉన్నారు. ఇప్పటికీ అంటరానివారమే: వీరిలో ముగ్గురు ఇప్పుడు కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. హోరీ లాల్ తిరిగి తన స్వగ్రామానికి వెళ్లిపోగా చౌబీ చనిపోయారు. ఆమె ఉద్యోగం భర్తకు లభించింది. కుంభమేళా ఫిబ్రవరిలో ముగుస్తుందని, ఆ తర్వాత తమ భవిష్యత్తు ఏమిటని కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న ప్యారేలాల్, నరేష్ కుమార్, జ్యోతి మెహ్తార్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము నివసిస్తున్న శిబిరాల్లో ఎలాంటి మార్పులు లేవని 56 ఏండ్ల ప్యారేలాల్ చెప్పారు. కరెంట్, తాగునీటి సౌకర్యాలు సరిగా లేవని, భారీ వర్షం పడితే ఇక్కడ నివసించడం కూడా కష్టమేనని, తమను నేటికీ అంటరానివారిగానే చూస్తున్నారని వాపోయారు. తాను వాల్మీకి తెగకు చెందిన వాడినని, తన కంటే ఎక్కువ కులానికి చెందిన వారు తనతో కలిసి భోజనం కూడా చేయరని నరేష్ కుమార్ తెలిపారు. తమను అఖారాల లోపలికి వెళ్లనివ్వడం లేదని, కుంభ్‌కు సంబం ధించిన ఏ మత కార్యక్రమానికీ తమకు ప్రవేశం లేదని చెప్పారు. నెరవేరని సొంతింటి కల: మంచి జీవన స్థితిగతుల కోసం 2019లో ప్రయాగ్‌రాజ్ వచ్చామని, పీఎంఏవై కింద ఇంటి కోసం దరఖాస్తు చేశామని, అయితే ఇప్పటి వరకూ అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని జ్యోతి తెలిపారు. ప్రస్తుతం ఓ మురికివాడలో నివసిస్తున్నామని, పారిశుధ్య కార్మికులం కావడంతో వేరే చోట ఇల్లు దొరకదని చెప్పారు. ప్యారేలాల్ కూడా పీఎం ఆవాస్ యోజన కింద ఇంటి కోసం దరఖాస్తు చేశారు. అయితే ఇప్పటికీ అది పరిశీలనలోనే ఉంది. 1990వ దశకం చివరి నుండి కుంభమేళాలో పనిచేస్తున్నానని అంటూ కనీసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అయినా వేతనం పెంచాలని అధికారులకు మొర పెట్టుకున్నారు. ఆయనకు ఎనిమిది మంది పిల్లలు. ఐదుగురు కుమార్తెలకు వివాహం అయింది. ముగ్గురు కొడుకులు దినసరి వేతన కార్మికులుగా పనిచేస్తున్నారు. నరేష్ కూడా ఇంటి కోసందరఖాస్తు చేశారు. కానీఇ కలనెరవేరలేదు. 2019 లో ఆయనకు నెలకువెనిమిది వేలరూపాయలవేతనం లభించింది. ఇప్పుడు సుమారు పది వేల రూపాయలు వస్తున్నాయి. ఈ స్వల్ప మొత్తంతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలని ఆయన ప్రశ్నించారు.

## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు

## ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి..

# జాగ్రత్త పడండి..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

**కళ్ల కింద వాపులు..:** హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.

**ఛాతిపై బరువు పెట్టినట్లు..:** రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

**ఎడమ వైపు నొప్పి ఉంటే..:** చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

## పోలింగ్ బూత్ కమిటీ ఎంపిక



రామగుండం : గోదావరిఖని సప్తగిరి కాలనీ లో బిజెపి 79వ,పోలింగ్ బూత్ కమిటీని ఎంపిక చేయడం జరిగింది.మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షతన జరిగిన బూత్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బిజెపి ఎన్నికల సహాయ అధికారి క్యాతం వెంకటరమణ నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు ఇప్ప ఏసులతను శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు అహర్నిశలు కృషి సల్పుతున్నారని పార్టీని బలోపేతం చేయడం కోసం గాను ముందుగా ప్రాథమిక సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వము పూర్తిచేసుకుని పోలింగ్ బూత్ లవారిగా సుశిక్షమైన పార్టీ క్యాడర్ నిర్మాణం చేసుకోవడంలో భాగంగా పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని. అన్ని సామాజిక వర్గాల సమన్వయంతో 5 అంచల విధానంతో పోలింగ్ బూత్ స్థాయి మొదలుకొని మండల స్థాయి జిల్లా స్థాయి చివరిగా రాష్ట్ర పార్టీ కమిటీని జాతీయ పార్టీ కమిటీని ఎంపిక చేసుకోవటం జరుగుతుందని. గత నాలుగు నెలలుగా పార్టీ కార్యకర్తలు అవిరాళంగా కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మండల పార్టీ ఎన్నికల సహాయ అధికారి బియ్యాల మహేందర్,ఇప్ప యేసులత కార్యదర్శిగా చింత నిప్పుల సుమలత, బుర్ర రమేష్ గోస్కులా రాజానర్సు నితిన్ రాజేశ్వరి,రేణుక చందారాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు

## చలికాలంలో వెచ్చగా ఉండాలా..

# అయితే రోజూ లవంగాలను తినండి..!



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

కాళ్లు, చేతులు కూడా..: చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..: లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది.

అధిక బరువు తగ్గుతారు..: లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్దకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# కమలంపై గులాబీ సాఫ్ట్ కార్నర్...



హైదరాబాద్ , : బీజేపీతో వైరం పెంచుకోవద్దని బీఆర్ఎస్ భావిస్తున్నదా? అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. అధికారంలో ఉన్నంతకాలం బీజేపీని తూర్పారబట్టిన గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవకపోవడంతో సైలెంట్ అయిపోయారు.ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితపై ఈడీ (ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) కేసు నమోదు చేసినప్పుడు రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక ఆడపిల్లపై బీజేపీ కేసు పెట్టించింది, బెదిరింపులకు భయపడేది లేదు, చిల్లర రాజకీయాలతో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు అంటూ కేసీఆర్, కేటీఆర్ అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కవిత సైతం బీజేపీ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, అదే ఈడీ ఇప్పుడు కేటీఆర్‌పైన ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ (ఈసీఐఆర్) నమోదు చేసి విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసు జారీ చేస్తే ఒక్క మాట కూడా అనలేదు. ఇదే ఇప్పుడు గులాబీ లీడర్లలో చర్చకు దారితీసిందిఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని కేటీఆర్ తరచూ మీడియా సమావేశాల్లో, చిట్‌చాట్‌లలో విమర్శిస్తున్నారు. కానీ, ఈడీ కేసు పెట్టిన విషయంలో, నోటీస్ ఇచ్చిన అంశంలో మాత్రం బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు. కేటీఆర్ మాత్రమే కాకుండా హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీపై ఈ విషయంలో కామెంట్ చేయలేదు. భవిష్యత్తులో మరిన్ని ఈడీ కేసులు వస్తాయేమో, బీజేపీని ఇప్పుడు విమర్శిస్తే ఇబ్బందులుంటాయేమో అన్న భయంలో, ఆ పార్టీకి దగ్గర కావాలన్న ఉద్దేశంతో ఇప్పుడు విమర్శలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారేమో అని గుసగుసలు వినిపిస్తున్నాయి.జనగణనలో కులగణన చేయాలని బీజేపీని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఒత్తిడి పెంచుతున్నా బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీని కనీసంగా కూడా ప్రస్తావించడం లేదు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ తీరును తప్పుపట్టిన బీఆర్ఎస్, ఇప్పుడు ఫార్ములా ఈ ? రేస్ విషయంలో భిన్న వైఖరి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్‌ను ఈడీ చర్యల నుంచి కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే బీజేపీకి ఆగ్రహం కలిగించకుండా ఆచితూచి వ్యవహరిస్తున్నదనే అభిప్రాయాలు గులాబీ లీడర్లలో నెలకొన్నాయి.ఒకే పార్టీలో ఈడీ పట్ల వేర్వేరు సందర్భాల్లో రెండు రకాల పరిణామాలు చోటుచేసుకోవడం పలువురిని ఆచలోనలో పడేసింది. ఎలాగైనా కేటీఆర్‌ను ఈడీ కేసు నుంచి సేవ్ చేసుకోడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నదనే మాటలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నుంచీ బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు, విలీనం చర్చలు జరుగుతూ ఉన్నాయని ఊహాగానాలు బలంగానే వినిపించాయి. సంధి దశలో బీజేపీపై ఎలాంటి కామెంట్లు చేసినా అది ఇబ్బందికి కారణమవుతుందేమోననే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగానే ఫార్ములా ఈ ? రేస్ విషయంలో ఈడీని, బీజేపీని విమర్శించడం లేదనే మాటలు వినిపిస్తున్నాయి.

# ఎట్టకేలకు కాకినాడ తీరం నుండి బయలుదేరిన స్టెల్లా నౌక..!



కాకినాడ : గత నవంబర్ 11వ తేదీన కాకినాడ తీరంలో ఆగిపోయిన స్టెల్లా ఎల్ షిప్ ఎట్టకేలకు సోమవారం పశ్చిమాఫ్రికాకు బయలుదేరింది. మళ్లీ 55 రోజుల తరువాత కస్టమ్స్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశ వాణిజ్య కేంద్రం కొటోనౌ పోర్టుకు నౌక ప్రయాణమయ్యింది. కొటోనౌ పోర్టుకు వెళ్లడానికి కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ ఆదివారం అనుమతినిచ్చారు. హల్దియా నుంచి 2024 నవంబరు 11న కాకినాడ తీరానికి స్టెల్లా షిప్ వచ్చిన సంగతి తెలిసిందే.

నౌకలో పేదల బియ్యం గుర్తింపు : హల్దియా నుంచి గతేడాది నవంబరు 11న కాకినాడ తీరానికి స్టెల్లా నౌక వచ్చింది. నౌకలోకి 32,415 టన్నులు లోడయ్యాక నవంబరు 27న అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయగా పేదల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాలతో %ా% డిసెంబరు 4న మరోసారి తనిఖీలు చేయగా.. బియ్యంలో 36 శాతం ఫోర్టిఫైడ్ కర్నెల్స్ ఉన్నట్లు తేలింది. దీంతో నౌకలోకి రేషన్ బియ్యం ఎత్తిన సత్యం బాలాజీ ఇండిస్ట్రీస్ ఓనర్ ప్రదీప్ అగర్వాల్, మేనేజర్ కళ్యాణ్ అశోక్ లపై 6ఏ కింద పౌరసరఫరాల అధికారులు కేసులు నమోదు చేశారు. నౌకలో పట్టుబడిన 1,320 టన్నుల రేషన్ బియ్యాన్ని డిసెంబరు 30న స్వాధీనం చేసుకుని.. గోదాములోకి తరలించి సీజ్ చేశారు. షిప్ ను ఆపినందుకు చెల్లించాల్సిన యాంకరేజి చార్జి, ఎక్స్పోర్ట్ చార్జీ పోర్ట్ అథారిటీకి స్టీమర్ ఏజెంట్ చెల్లించారు. ఎగుమతిదారుల అభ్యర్థనతో మిగిలిన బియ్యాన్ని నౌకలోకి లోడింగ్‌కు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ ప్రక్రియ ఆదివారం పూర్తయ్యింది. యాంకరేజి ఛార్జి, ఎక్స్‌పోర్టు రుసుము పోర్టు అథారిటీకి స్టెల్లా నౌక స్టీమర్ ఏజెంట్ చెల్లించి నోడ్యూస్ ధ్రువీకరణ పొందారు. అనంతరం కస్టమ్స్ అధికారులు ఆదివారం క్లియరెన్స్ ఇవ్వడంతో స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంకు నేడు బయలుదేరింది. తుఫాన్ కారణంగా మొదటి నుంచి స్టెల్లా నౌకకు ఆటంకాలు ఎదురవుతున్న విషయం విదితమే.


## పెంచికల్ పేట్ లో.. క్యాలెండర్ల పంపిణి..!

కమాన్ పూర్: కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో కాంగ్రెస్ అనవేన వేణు ఆధ్వర్యంలో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి క్యాలెండర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దీవెనతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటు సోమవారం గ్రామం లోని తెలుగుతల్లి విగ్రహం వద్ద అనవేన వేణు ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి క్యాలెండర్ ని ఆవిష్కరించినారు. అనంతరం ఇంటి ఇంటికీ పంపిణీ చేయడం జరిగింది ... ఈ కార్యక్రమం లో ఇరుగురాల శేఖర్, అన్నవేన మల్లేశ్, గొడిసెల సంపత్, అనవెన స్వామి, తాటికొండ శేఖర్,ఐట్ల పవన్ కళ్యాణ్, ఇరుగురాల రమేష్, ఇరుగురాల లింగయ్య , ఇరుగురాల లక్ష్మన్, రేకుంట్ల లక్ష్మన్, కందుల నర్సయ్య, సిటి నర్సయ్య, ఇరుగురాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంక్షేమానికి కృషి చేస్తా

## గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మండవ ఉపేందర్



సూర్యాపేట జిల్లా గౌడ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షునిగా మండవ ఉపేందర్

సూర్యాపేట జిల్లా ,జనవరి 6: గౌడ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు మండవ ఉపేంద్ర అన్నారు. కోదాడలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను డివిజన్ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సంఘం పక్షాన అదే విధంగా కుల సంఘం పక్షాన నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి ఉండేటటువంటి సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు అందించాలని ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నూతనంగా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైనందును తోటి ఉద్యోగ మిత్రులు గౌడ కుల సంఘం నాయకులు ఘనంగా ఆయన సత్కరించారు. అదేవిధంగా గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన బెల్లంకొండ గోవర్ధన్ అభినందించారు. ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణం శ్రీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొండ శ్రీనివాసరావు ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్నికైనటువంటి అభ్యర్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యారత్న అవార్డు అందుకున్న కళాధర్ రెడ్డి




కమాన్ పూర్ రామగిరి మండలం పన్నూరు కు చెందిన కళాధర్ రెడ్డి విద్యారత్న అవార్డును అందుకున్నారు.గత నెల విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎన్నికై 15-12-2024 రోజున ఢిల్లీ రాజధాని సాయి మందిరంలో అవార్డు కార్యక్రమానికి కొంతమంది అనివార్య కారణాల వలన రానివారికి అం ఉన్నదులో నేను ఇట్టి అవార్డులను ఆదివారం రోజు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇవ్వడం జరిగింది ఇట్టి అవార్డును నేను విద్యారత్న నేషనల్ అవార్డును డి ఎస్ ఏ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల సుదర్శన్ మరియు జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూ పెల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు అందజేసినారు నేను అనగా కదా రెడ్డి రాంనగర్ వాస్తవ్యులు విద్యారత్న అవార్డుకు ఎంపికకు కారణాలు నేను విద్యారంగంలో దాదాపు 20 సంవత్సరాల నుండి పాఠశాల హెడ్మాస్టర్ గా కరస్పాండెంట్ గా విద్యార్థుల యొక్క అభివృద్ధికి మరియు సామాజిక సేవలో భాగంగా అప్పుడు మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతున్న సమయంలో బెలడోనా మాత్రలు మా విద్యార్థులకు మరియు పరిసర ప్రాంతాల వాసులకు ఉచిత పంపిణీఅనాథ పాఠశాలలకు నేను మరియు విద్యార్థులు ఆర్థిక సాయంఅంద విద్యార్థుల పాఠశాలలకు నేను మా విద్యార్థులు ఆర్థిక సహాయంమనదేశంలో భూకంపాలు సంభవించిన లాతూర్ వారికి నేను మా విద్యార్థులు అత్యధిక మొత్తంలో సహాయము సమాజంలో అంటరానితనము పాఠశాలలో సహపంక్తి భోజనాలు అన్ని కులాలు సమానంగా ఏర్పాటు చేయడం మూఢనమ్మకాలపై అనేక కార్యక్రమాలు ఏర్పాటువిద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఏర్పాటుకు ప్రజలను చైతన్యముఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధనవీటిని దృష్టిలో ఉంచుకొని ఇట్టి అవార్డుకు ఎంపిక జరిగిందిఇట్టి అవార్డుకు సెలక్షన్ కమిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు జాతీయ సభ్యులు ఇట్టి అవార్డును ఆదివారం సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వారి చేతుల మీదుగా నాకు అందజేశారు

# సంక్రాంతికి వస్తున్నారా...రావట్లేదా

విజయవాడ, జనవరి 6: కాలర్ ఎగరేసుకుంటూ తిరిగే కొడాలి నాని ఇప్పుడు కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా వెళ్లారు. ఎంతగా అంటే ఆయన కనిపించి కొన్ని నెలలు అవుతుంది. ఓటమి పాలయిన తర్వాత కొత్తలో కనిపించి కొంత హడావిడి చేసినట్లు కనిపించినా తర్వాత మాత్రం ఆయన మళ్లీ గాయబ్ అయ్యారు. ఆయన హైదరాబాద్ కే పరిమితమయ్యారంటున్నారు. ఆయన సన్నిహితులు, అనుచరులు ఎవరైనా కలవాలని భావించినా హైదరాబాద్ కు రావాలని సూచిస్తున్నారట.ఆయన గుడివాడకు వచ్చికూడా చాలా రోజులయింది. ఇక సంక్రాంతి పండగకు కొడాలి నాని వస్తారా? రారా? అన్న చర్చ కూడా గుడివాడ ప్రాంతంలో జోరుగా సాగుతుంది. ఇక తాజాగా కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయనను కూడా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని తాను కూడా ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలని నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఎలాంటి ఫలితాలు వస్తాయో మొన్నటి ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీనికి ప్రధాన కారణం అభివృద్ధి పనులను పక్కన పెడితే ఆయన వాడిన భాష రాష్ట్ర స్థాయిలో జనంలో పెద్ద చర్చగా మారింది. రచ్చగా మారి అది ఓటర్లపై ప్రభావం చూపిందంటున్నారు. 2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. అయితే ఆయన చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన విమర్శలతో జనంలోకి చొచ్చుకుని మరింతగా వెళ్లవచ్చునని అనుకన్నారు కానీ అది రివర్స్ అయింది. ఆయన మాటలు, బూతులు విన్న వారంతా ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అందుకే కౌంటింగ్ జరుగుతున్నసమయంలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి కొడాలి నాని పెద్దగా యాక్టివ్ గా లేరు. ఎందుకంటే ఆయనకు కేసుల భయం పట్టుకుంది. తనను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తారని తెలుసు. ఇప్పటికే కొడాలి నాని అనుచరులు అనేక కేసుల్లో అరెస్ట్ అయ్యారు. ఇదేజిల్లాలో మరో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా కేసులు నమోదు అయ్యాయి. దీంతో కొడాలినాని కూడా కొంత కేసుల భయం పట్టుకుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి కొడాలి నాని విషయంలో వెనక్కు వెళ్లవద్దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వత్తిడులు కూడా ఎక్కువయ్యాయంటున్నారు. అదే సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ లోనూ కొడాలి నాని పేరు మొదటి పేజీలో ఉందన్న కామెంట్స్ ఆయనకు నిద్రలేకుండా చేస్తున్నాయి.

# ఒకరికి ఒకరు..

## కొనసాగుతున్న స్నేహబంధం



కాకినాడ, జనవరి, : ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ ఎన్నికలకు ముందు అనేక ఊహాగానాలు వినిపించాయి. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలవబోరని దాదాపు చాలా మంది అంచనా వేశారు. బీజేపీ ఏదో ఒకటి చేసి కూటమి ఏర్పాటు కాకుండా చూసుకుంటుందన్నభరోసాలో దిలాసాగా వైసీపీ నేతలు కూడా ఉన్నారు.చివరకు పట్టుబట్టి సాధించి మరీ కూటమిని ఏర్పాటు చేశారు. అయితే కూటమి ఏర్పాటు తర్వాత కూడా దీనిపై అనేక రకాలుగా ప్రచారం సాగింది. అభ్యర్థుల ఎంపికలోనూ, సీట్ల కేటాయింపుల్లోనూ విభేదాలు తలెత్తుతాయని భావించారు.కానీ ఎన్నికలకు చాలా కంఫర్ట్ గా మూడు పార్టీలు కలిసి వెళ్లడంతో ఆశలు పెట్టుకున్నవాళ్లంతా అవాక్కయ్యారు. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈరకమైన ప్రచారం ఆగలేదు. మంత్రి వర్గం ఏర్పాటు దగ్గర నుంచి మొదలయిన ఈ ప్రచారం ఇంకా సాగుతూనే ఉంది. అసంతృప్తులు బయలుదేరుతాయని ఎవరికి వారు ప్రత్యర్థులు అంచనా వేసుకున్నారు. కానీ అంతా సాదాసాదీగా, సాఫీగా జరిగిపోయింది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీ సమయంలోనూ అనేక వదంతులు షికార్లు చేశాయి. నామినేటెడ్ పోస్టుల కోసం ఇటు జనసేన, అటు బీజేపీ పట్టుబడుతుందన్న ఊహాగానాలు చెలరేగగా అవి ఊహలకే పవన్, చంద్రబాబులు పరిమితం చేశారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఎలాంటి అసంతృప్తులు రాలేదు. ఒకవేళ పార్టీ నేతల్లో ఉన్న ఇంకా అనేక పదవులు వచ్చేవి ఉండటంతో మౌనంగా ఉన్నారన్నా అనుకోవాలి. కానీ ఇక్కడ ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి... అగ్రనేతలు అందరూ కలసి కట్టుగానే ఈ ఏడు నెలల నుంచి ప్రయాణం సాగిస్తున్నారు. ఎక్కడా కొద్దిగా కూడా పొరపొచ్చాలు రాలేదు. అనేక నిర్ణయాలు తీసుకున్నా ఇటు పవన్ కల్యాణ్ నుంచి కూడా పెద్దగా వ్యతిరేక వ్యాఖ్యలు వెలువడలేదు. ఒకహోంశాఖపైనే ఆయన నేరుగా కామెంట్ చేయడం కొంత కలకలం రేపింది. ఎందుకంటే హోంశాఖను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తుండటంతో తేడా కొట్టిందన్న కామెంట్స్ వినపడ్డాయి. కానీ చంద్రబాబు వెంటనే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టి తామిద్దరమూ ఒక్కటేనన్న సంకేతాలను ఇటు పార్టీ నేతలకు, అటు ప్రత్యర్థులకు బలంగా పంపగలిగారు. ఇద్దరూ ఇప్పటి వరకూ ఏ అంశంపైనా విభేదించుకున్న దాఖలాలు లేవు. ఇకముందు కూడా ఉండవన్న ధీమా ఆ పార్టీల క్యాడర్ లో కనపడుతుంది. ఎందుకంటే పవన్ అడిగింది చంద్రబాబు కాదనడం లేదు.. అలాగే చంద్రబాబు చెప్పినదానికి పవన్ కల్యాణ్ ఓకే అని చెబుతుండటమే ఇందుకు ప్రధాన కారణం. పట్టు విడుపులతో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. రాజకీయంగా జగన్ ను ఎదుర్కొనాలంటే కలసి ప్రయాణంచేయడం ఒక్కటేనన్న అభిప్రాయానికి ఇద్దరు నేతలు వచ్చారు. అందుకే ఎవరేమి అన్నా, ఏ విషయంలోనైనా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. పైగా పవన్ కల్యాణ్ ఏకంగా పదేళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఆకాంక్షించారంటే ఆయన ఏ రేంజ్ లో చంద్రబాబు అంటే గౌరవమో చెప్పకనే తెలుస్తోంది. సో.. ఇద్దరూ విడిపోతారన్న ఆశలు ఎవరు పెట్టుకున్నా అవి అడియాసలు కాక తప్పవు బ్రదరూ...

# కుట్టు మిషన్ పంపిణీ



గోదావరి ఖని : గోదావరిఖని ప్రాంతానికి చెందిన కె. సునీతకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, శతాబ్ది క్లబ్ సహకారంతో, డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్. వి.రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు లయన్ సిహెచ్ . కిషన్ రావు, కోశాధికారి లయన్ ఓల్లల. సురేష్ కుమార్ చేతుల మీదుగా కుట్టీ మీషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, దశాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి అని. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి అని అన్నారు. శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు కిషన్ రావు ను అడగగానే స్పందించి తమ క్లబ్ లయన్ సభ్యుల సహకారంతో డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా మిషన్ ఇచ్చినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు శతాబ్ది క్లబ్ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది క్లబ్ లయన్ సభ్యులు ముకుంద రెడ్డి, మహేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, ఓం ప్రకాష్, అమరేశ్వర్, సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి వైభవం



## శుక్రవారం వైకుంఠ ఏకాదశి

ధనుర్మాస సంతసాన్ని రెట్టింపు చేసే పర్వం వైకుంఠ ఏకాదశి. దక్షిణాయనంలో యోగనిద్రలో ఉన్న మహావిష్ణువు ఈ రోజే మేల్కొంటాడని శాస్త్రం చెబుతున్నది. స్థితికారుడైన శ్రీహరిని మేల్కొల్పడానికీ, ఆ స్వామిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతలూ వైకుంఠానికి తరలివెళ్తారు. ఉత్తర ద్వారం నుంచి పురుషోత్తముణ్ని దర్శించుకొని ఉప్పొంగిపోతారు. దేవతలే కాదు.. ఇలాతలంలో మనుషులు కూడా వైష్ణవాలయాలకు పోటెత్తుతారు. ఉత్తర ద్వారం గుండా వెళ్లి విష్ణుమూర్తి విశేష రూపాన్ని చూసి జన్మ తరించిందన్న భావనకు లోనవుతారు. ఏడాదిలో వచ్చే అన్ని ఏకాదశులూ ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నవే! ముక్కోటి ఏకాదశి కూడా విశేషమైనదే. అయితే, ప్రతి ఏకాదశినీ చాంద్రమానం అనుసరించి చేసుకుంటాం. ముక్కోటి ఏకాదశిని మాత్రం సౌరమానం ప్రకారం జరుపుకొంటాం. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించిన తర్వాత వచ్చే శుక్ల ఏకాదశిని 'వైకుంఠ ఏకాదశి'గా చేసుకోవాలని శాస్త్రం నిర్దేశించింది. అందుకే ఈ పర్వం ఒక్కోసారి మార్గశిర మాసంలో, ఒక్కోసారి పుష్యమాసంలో వస్తుంటుంది. ముక్కోటి దేవతలు వైకుంఠ ద్వారంలో మహావిష్ణువును దర్శించుకుంటారు కాబట్టి దీనిని 'ముక్కోటి ఏకాదశి' అని కూడా పిలుస్తారు. ముందుగా దేవతలకు దర్శనమిచ్చిన శ్రీహరి%ా% ఉత్తర ద్వారం ద్వారానే ప్రయాణించి భూలోకానికి వచ్చాడనీ, మురాసురుడు అనే రాక్షసుణ్ని సంహరించాడని పురాణ కథనం.

ముక్కోటి ఏకాదశి నాడు వేకువ జామునే నిద్రలేవాలి. అవకాశం ఉన్నవాళ్లు నదీస్నానం చేయాలని పెద్దల మాట. లేనిపక్షంలో అభ్యంగన స్నానం ఆచరించి.. వైష్ణవాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలి. శారీరకంగా ఆరోగ్యం సహకరించిన వారు ఆనాడు పూర్తి ఉపవాసం పాటించాలి. వీలైనంత ఎక్కువ సమయం విష్ణుచింతనలో కాలం గడపాలి. విష్ణుకథలు వినడం, విష్ణునామాన్ని సంకీర్తనం చేస్తూ మనసును దైవానికి సమీపంగా ఉంచే ప్రయత్నం చేయాలి. మర్నాడు ఉదయం విష్ణుపూజ చేసి, అతిథికి భోజనం పెట్టి, ద్వాదశి పారణం (భోజనం) చేయాలి.

మనకు ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, ఆపై మనసును పదకొండో ఇంద్రియంగా చెప్పారు పెద్దలు. ఈ ఏకాదశ ఇంద్రియాలూ మంచి మార్గంలో ప్రవర్తించడం 'వైకుంఠ ఏకాదశి' లక్ష్యం. 'కుంఠం' అంటే లోపం. ఏ లోపం లేకుండా ఉండటం అంటే 'వికుంఠం'. అంటే సక్రమంగా వ్యవహరించటం. పదకొండు ఇంద్రియాలకు వికుంఠ స్థితిని ప్రసాదించే పర్వదినం వైకుంఠ ఏకాదశి. మనసు, ఇంద్రియాలూ, వీటి ప్రవృత్తులు కోటాను కోట్లు. ఆ మనసు సత్వ, రజ, స్తమో గుణాల ప్రకారం పనిచేస్తుంది. ఆ ప్రవృత్తులను ముక్కోటి దేవతలుగా సంకేతరూపంలో చెప్పారు పెద్దలు. ఈ ప్రవృత్తులన్నీ 'ఉత్తర' ద్వారం వెంబడి ప్రయాణించడం అంటే 'యోగసాధన' అని అర్థం. అలా యోగసాధన సక్రమంగా సాగినప్పుడు కలిగే దివ్యానందమే హృదయంలో కలిగే విష్ణు దర్శనం. ఆనాడు జీవుడి మనః ప్రవృత్తులు ఉన్న మార్గం కన్నా ఉన్నతమైన మార్గంలో ప్రయాణిస్తాయి. అదే ఉత్-తర-ద్వార దర్శనం. ఈ అంతరార్థాన్ని గమనించి ప్రవర్తించిన వేళ ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినం మొక్కుబడిగా మిగిలిపోక సార్థకం అవుతుంది.

**విష్ణు రూపం:** ఏకాదశి శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన తిథిగా చెబుతారు. పూర్వం ముర అనే రాక్షసుడితో విష్ణుమూర్తి యుద్ధం చేశాడు. యుద్ధ సమయంలో అలసిపోయిన విష్ణువు కాసేపు నిద్రిస్తాడు. ఇదే అదునుగా విష్ణువును సంహరించడానికి మురాసురుడు ప్రయత్నిస్తాడు. అప్పుడు విష్ణువు దేహం నుంచి ఓ దివ్యతేజస్సు ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని సంహరిస్తుంది. ఆ రోజు ఏకాదశి కావడంతో, విష్ణుమూర్తి తన తేజస్సును ఏకాదశి అని సంబోధించాడు. తన దేహం నుంచి ఉద్భవించి తనను రక్షించిన ఏకాదశితో మహావిష్ణువు.. 'మమ భక్తాశ్చ యే లోకాః తవ భక్తాశ్చ యే నరాః త్రిషు లోకేషు విఖ్యాతాః ప్రాప్స్యంతి మమ సన్నిధిం' అంటాడు. అంటే ఎవరు తనను, ఏకాదశీ దేవిని ఆరాధిస్తారో వాళ్లు ముల్లోకాల్లో కీర్తిని, చివరగా మోక్షాన్ని పొందుతారని వరం ఇస్తాడు. ఏకాదశిని ఆరాధించడం అంటే, ఆ రోజున ఉపవాసం ఆచరించి, భగవత్ ధ్యానంలో సమయం గడపడమే! **ఉత్తమ దర్శనం:** దేవతలకు ఉత్తరాయణం పగటి సమయంగా, దక్షిణాయనం రాత్రివేళగా పేర్కొంటారు. ఉత్తర-దక్షిణాయనాలకు సంధిలో వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయంగా అభివర్ణిస్తారు. ఈ బ్రాహ్మీ ముహూర్తంలో వచ్చే శుక్ల ఏకాదశి అత్యంత పవిత్రమైనది. ఆ రోజు దేవతలంతా వైకుంఠానికి వెళ్లి ఉత్తర ద్వారం నుంచి వైకుంఠనాథుడిని దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని పొందడం కోసం వైష్ణవ ఆలయాల్లో వైకుంఠంతో సమానమైన రత్న మందిరాన్ని నిర్మించి, ఉత్తర దిక్కుగా స్వామిని దర్శించి తరిస్తారు.

# ఆదివారం రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

## పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ

సిద్దిపేట: ఏడు నుంచి తొమ్మిది గంటలవరకు ఆకస్మిక వాహనాలు కమిషనరేట్ వ్యాప్తంగా నిర్వహించామని కమిషనర్ డా అనురాధ వెల్లడించారుద. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 89 నమోదు చేయడం జరిగిందని అన్నారు. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 89 నమోదు చేసాం. రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్, మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించాం. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

## పడిపోయిన తల్లీకూతురు



న్యూఢిల్లీ,జనవరి : పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# పిల్లల్లో మధుమేహం.. ప్రమాదానికి సంకేతం



వయోబేధం లేకుండా సంక్రమిస్తున్న వ్యాధుల్లో షుగర్ కూడా ఒకటి. చిన్న వయస్సులోనే ఇది సంక్రమిస్తే ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు అనేకం. ఎక్కువగా పిల్లల్లో కనిపించే టైప్ 1 మధుమేహం (షుగర్) ప్రమాదకరంగా మారుతోంది. ఇది ఆటో ఇమ్యూన్ డిజార్డర్. ఇది ఎక్కువశాతం పిల్లల్లోనే కనిపిస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ పిల్లలు మాదిరిగానే మధుమేహం సోకిన వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తారు. అవగాహనా లేమితో తల్లిదండ్రులు త్వరగా గుర్తించలేకపోతున్నారు. బరువు తగ్గిపోవటం, విపరీతమైన దాహం, ఆకలి, కడుపులో నొప్పి, వాంతులు లాంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి. వ్యాధి నిర్ధారణ తర్వాత ఆందోళన చెందకుండా డాక్టరు సూచించిన మేరకు ఇన్సులిన్ తీసుకోవటం, ఆహారపు అలవాట్లలో స్వల్పమార్పులతో సాధారణ జీవితాన్ని గడపొచ్చు. టైప్ 1, టైప్ 2 దయాబెటీస్ మధ్య తేడాలను కూడా తెలుసుకోవాలి.టైప్ 1 మధుమేహం ముఖ్యంగా చిన్న పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి బయట పడటానికి ఎక్కువ సమయం పట్టదు. బరువు తక్కువగా ఉంటారు. జీవితాంతం ఇన్సులిన్‌పై ఆధారపడి ఉండాల్సి వుంటుంది. టైప్ 2 మధుమేహం యువకులు, మధ్య వయసు, ముసలివారిలో వస్తుంది. ఇందులో వ్యాధి లక్షణాలు లేకుండా ఎక్కువ సంవత్సరాలు షుగర్ ఉండే అవకాశం ఉంది. వీరికి అధిక బరువు పెద్ద సమస్య. శారీరక శ్రమ తక్కువగా ఉండే వారిలో బయటపడుతుంది. కుటుంబంలో వేరే వారికి ఉండే అవకాశం ఉంది. ప్రారంభ దశలో ఇన్సులిన్ అవసరం ఉండదు. ఇన్సులిన్, మధుమేహ పరీక్షలు భారమైన కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి.టైప్ 1 మధుమేహం వచ్చిన పిల్లలు తమ సమస్యలను బయటికి చెప్పుకోలేరు. అందువల్ల, పై లక్షణాలు కనిపిస్తే పిల్లలను సరిగ్గా పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మధుమేహం చాలా రోజులు పరిశీలన చేయకుండా వదిలేస్తే తీవ్రమైన అవయవ నష్టానికి దారి తీస్తుంది. టైప్ 1 మధుమేహం పిల్లలు శిశువులుగా, పసిబిడ్డలుగా ఉన్నప్పుడైనా లేదా కొన్నిసార్లు యుక్త వయస్సులో ఉన్నప్పుడైనా రావొచ్చు. దీనిని జువెనైల్ డయాబెటిస్ అని కూడా అంటారు. పిల్లల శరీరంలో సహజంగా అవసరమైన స్థాయిలో ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోతే దానిని ఇన్సులిన్ ఆధారిత మధుమేహం అని కూడా పిలుస్తుంటారు.తల్లిదండ్రులు పాటించాల్సినవి: టైప్ 1 డయాబెటిస్ అనేది జీవితాన్ని మార్చే వ్యాధి. ఎందుకంటే అకస్మాత్తుగా, తల్లిదండ్రులు తమ పిల్లలలో వ్యాధిని ఎదుర్కోవటానికి వారి జీవనశైలిలో అనేక మార్పులు చేయాలి. ఇన్సులిన్ ఇంజెక్షన్లు ఎలా ఇవ్వాలో, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా ఎలా పర్యవేక్షించాలో వారు నేర్చుకోవాలి. టైప్ 1 దయాబెటీస్ ఉన్న పిల్లల్లో దాని నిర్వహణ చాలా ముఖ్యం. వ్యాధిని అదుపులో ఉంచుతూ వారికి మంచి జీవన నాణ్యతను అందిస్తుంది.

టైప్ 1 దయాబెటిస్ ఉన్న పిల్లల్లో రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఇన్సులిన్ తయారు చేసే కణాలను నాశనం చేస్తుంది. ఇన్సులిన్ తయారు చేసే కణాల నాశనానికి దోహదపడే జన్యుపరమైన కారణాలతో కూడా పిల్లల్లో టైప్ 1 మధుమేహం వస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వైరస్‌ల వంటి పర్యావరణ కారకాలు కూడా ఈ ప్రక్రియను ప్రేరేపించవచ్చు. టైప్ 1 మధుమేహం రుబెల్లా, గవదబిళ్లలు, మెదడువాపు, మీజిల్స్ లేదా పోలియో వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు వచ్చిన తర్వాత అనుసరిస్తుందని అనేక అధ్యయనాల్లో గుర్తించారు. పిల్లలలో టైప్ 1 మధుమేహం కూడా కొన్నిసార్లు ప్యాంక్రియాస్‌కు (క్లోమగ్రంధికి) ఇన్‌ఫెక్షన్ ప్యాంక్రియాటైటిస్ కారణంగా వస్తుంది.

ఎలా వ్యాప్తి చెందుతుందంటే: కుటుంబంలో తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల్లో ఎవరికైనా ఉంటే అది పిల్లలకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పిల్లల్లో ఈ మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచడానికి కొన్ని జన్యుపరమైన కారకాలు కూడా కారణమవుతాయి. టైప్ 1 మధుమేహం ఏ వయస్సులోనైనా వృద్ధి చెందుతుంది. 4 నుండి 7 సంవత్సరాలు, 10 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గలవారిలో సాధారణంగా ఉంటుంది. చికిత్సలు ఏమిటంటే: చిన్నపిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవటానికి ఎన్నో అధునాతనమైన ఇన్సులిన్ ఇంజక్షన్లు, ఇన్సులిన్ పెన్స్, ఇన్సులిన్ పంపులు అందుబాటులో ఉన్నాయి. నిరంతరం షుగర్ లెవల్స్‌ను తెలియజేసే పరికరం సిఎంఎస్ లాంటి నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. డాక్టరు సిఫారసు చేసిన ఇన్సులిన్‌ను మాత్రమే వాడాలి. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలి. వీటి ద్వారా పిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్‌పై విజయం సాధించొచ్చు. జీవితంలో వీరు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించటం సాధ్యమేనని ఎంతో మంది టైప్ 1 షుగర్ బాధితులు నిరూపించారు. ఆరోగ్యకరమైన ఆహారం: పిల్లల్లో ఆరోగ్యకరమైన చక్కెర స్థాయిని నిర్వహించటానికి మంచి పౌష్టికాహారాన్ని చేర్చాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్, లీన్ ప్రొటీన్, తృణధాన్యాలు వంటి అనేక పోషకాహారాలు ఉండాలి. కార్బొహైడ్రేట్లు కూడా ఉండేలా చూసుకోవాలి. లక్షణాలు ఏమిటంటే: తరచూ మూత్రవిసర్జన, విపరీతమైన ఆకలి, బాగా దాహం, చిరాకు, మానసిక అలజడి, ప్రయత్నించకుండానే బరువు తగ్గడం, తలనొప్పి, వికారం, తరచుగా ఇన్ఫెక్షన్లు, అర్థరాత్రిళ్లు మూత్ర విసర్జన, అలసట, బలహీనత, మసక దృష్టి, పక్క తడిపే అలవాటు.

# ఎర్త్...ఎవరికి... బెర్త్... ఎవరికి

విజయవాడ, జనవరి 6, : రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల పాలనను పూర్తి చేసుకుంది. ఇంకా ఏడాది కూడా కాలేదు. అయితే అప్పుడే రాష్ట్రంలోని మంత్రులను మార్చుతారా? కొంతమందికి ఉద్వాసనం పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని చర్చ రాష్ట్రంలో ఊపందుకుంది.ఇదే విషయంపై ఇటు కూటమి పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో కూటమి ప్రభుత్వంలోని ప్రధానంగా టీడీపీ మంత్రుల్లో కొంతమందికి గుండెల్లో భయం మొదలైంది. తమ పోస్టు ఉంటుందో, ఊడుతోందని అభద్రతా భావంలో ఉన్నారు. అయితే రాష్ట్రంలో మంత్రులను మార్చుతారనే చర్చ మంత్రి పదవుల ఆశావహులకు మాత్రం సంతోషాన్ని కలిగిస్తోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది నెలలు కాకుండానే ఈ చర్చ తెరపైకి వచ్చింది. అయితే దీనికి కొన్ని కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ తదితరులు పనితీరు బాగానే ఉన్నప్పటికీ? కొంత మంది మంత్రులు పనితీరు సరిగ్గా లేదని చర్చ జరుగుతోంది.కొంత మంది మంత్రులను వివాదాలు కూడా వెంటాడుతున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన గజపతినగరం ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కోనసీమ జిల్లాకు చెందిన రామచంద్రాపురం ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణా జిల్లాకు చెందిన నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వంటి వారిని ఇటీవలే వివాదాల చుట్టుముట్టాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వంటి వారు కూడా గతంలో వివాదాలకు కేంద్రం అయ్యారు. దీంతో రాష్ట్రంలో మంత్రుల మార్పు జరుగుతోందని చర్చ జరుగుతోంది.రాష్ట్ర మంత్రివర్గం 26 మందితో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 25 మందితో మంత్రి వర్గం ఉంది. ఒక స్థానం ఖాళీగా ఉంది. అది జనసేన స్థానం. దాన్ని జనసేన నేత నాగబాబుతో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతోందని చర్చ జరుగుతోంది.ఈ మంత్రి వర్గ విస్తరణలోనే కొంత మందికి మంత్రి పదవి ఉద్వాసన పలికే అవకాశముందని?. కొత్త వారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఏ సామాజిక వర్గం నుంచి మంత్రిని తొలగిస్తే, ఆ సామాజిక వర్గం నుంచే మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మంత్రులను మార్చాల్సి వస్తే ఇప్పుడున్నవారిని తొలగించి? టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రులు కళా వెంకట్రావు, పితాని సత్యనారాయణ వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కొంతమంది మంత్రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇటు కార్యకర్తలు, అటు ప్రజలు మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సందర్భంలో కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినంతగా లేదని స్పష్టం అయింది. అందువల్లనే పట్టుమని పది నెలలు కూడా గడవక ముందే కొంత మంది మంత్రుల పట్ల వ్యతిరేకత మొదలైంది. ఇది ప్రభుత్వానికి, టీడీపీ పార్టీకి నష్టంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వాటిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు.ఇప్పటికే మంత్రుల పనితీరుపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎందుకంటే మంత్రి సుభాష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లాస్ పీకినట్లు ఆడియో రికార్డు సోషల్ మీడియాలో కూడా కొద్దిరోజుల కిందట వైరల్ అయింది. ఇలా మంత్రివర్గ సమావేశాల్లోనూ, ఇతర సమయాల్లో పనితీరు బాగోలేని మంత్రులకు, వివాదాలకు కేంద్ర బిందువు అయిన మంత్రులకు క్లాస్ తీసుకుంటున్నారని తెలుస్తోంది.మంత్రితీరు పని ఎలా ఉంది? పని చేయని మంత్రులెవరని సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకున్నట్లు సమాచారం

# జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారు

**పీజీఆర్ఎస్ కు కేవలం 17 మంది మాత్రమే ఫిర్యాదు**

విజయనగరం : విజయనగరం జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారటానికి నిదర్శనమే పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కేవలం 17 మంది మాత్రమే హాజరవ్వటం.తమ,తమ బాధలను ఫిర్యాదుల రూపంలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా సమస్యల పిర్యాదుల వేదికకు తమ గోడును విన్నవించుకున్నారు.ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్దగా విన్నారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. మస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ. సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీసుకున్నారు.ఈ మేరకుజిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఆపై నా వద్దకు వచ్చి సిబ్బంది పనితీరు పైఅలాగే కేసు పూర్వపరాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ పైకనుక్కునేందుకు పోలీస్ బాస్ నేరుగా సంబంధింత స్టేషన్ హౌస ఆఫీసర్లతో అక్కడిక్కడే బాధితుల ముందే శాఖా సిబ్బందితో మాట్లాడారు.ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 17 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 2, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లుగా 4,ఇతర అంశాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారాస్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలనిఅధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ ఎస్.శంకరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

న్యూఢిల్లీ,జనవరి : నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

# పుష్కలంగా భూగర్భజలాలు..




**అమరావతి,:**రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో భూగర్భ జలమట్టం 4.19 మీటర్లు పెరిగింది. రాష్ట్రంలో డిసెంబర్‌లో 950.57 మిల్లీమీటర్లు వర్షం (సాధారణ వర్షపాతం కంటే 10.79 శాతం ఎక్కువ) కురిసింది. ఈ ఏడాదీ నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సమృద్ధిగా వర్షాలు కురిశాయి. దాంతో భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం భూగర్భ జలమట్టం సగటున 7.6 మీటర్లకు చేరుకుంది. భూగర్భ జలమట్టం పెరిగిన జిల్లాల్లో శ్రీసత్యసాయి జిల్లా (12.69 మీటర్లు) మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో ప్రకాశం జిల్లా (8.52 మీటర్లు), మూడో స్థానంలో పల్నాడు జిల్లా (7.97 మీటర్లు) ఉన్నాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లా(1.16 మీటర్లు), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (1.31 మీటర్లు), పార్వతీపురం మన్యం జిల్లా(1.52 మీటర్లు)లో అత్యల్పంగా పెరిగాయి.26 జిల్లాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా పెరగడంతో బోరు బావుల కింద రబీలో పంట సాగుకు, వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు ఉండవని అధికారవర్గాలు చెబుతున్నాయి. భూగర్భ జలాల లభ్యతలో బాపట్ల జిల్లా (2.63 మీటర్లతో) ప్రథమ స్థానంలో ఉంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా (2.64 మీటర్లు) రెండో స్థానంలో, గుంటూరు జిల్లా (3.39 మీటర్లు) మూడో స్థానంలో నిలిచాయి. భూగర్భ జలాల లభ్యత కనిష్టంగా ఉన్న జిల్లాల్లో తూర్పుగోదావరి జిల్లా (21.66 మీటర్లతో) ప్రథమ స్థానంలో నిలవగా.. ఏలూరు జిల్లా(17.59 మీటర్లు) రెండో స్థానంలో, అన్నమయ్య జిల్లా (13.67 మీటర్లు) మూడో స్థానంలో నిలిచింది.

# క్రైస్తవ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ కు దరఖాస్తులు

ఎద్దపల్లి,: క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద క్రైస్తవ మహిళల నుండి కుట్టు మిషన్ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 20 లోగా ఆన్ లైన్ tgobmms.cgg.gov.in, https://demo4.cgg.gov.in/TGOBMMS/sewingForm.action ద్వారా చేసుకోవాలని ఆయన తెలిపారు. నిరుద్యోగ, నిరుపేద మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఏవైనా సందేహాలు ఉంటే 040-23391067 కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డ్, ఆదాయ దృవపత్రం గ్రామీణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రు.1,50,000, పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రు.2,00,000 లక్షలు మించకుండా వుండాలన్నారు. అలాగే వయస్సు 18 నుండి 55 సం.ల సంవత్సరా లు మద్యన ఉండాలని, ఆధార్ కార్డ్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా టైలరింగ్ కోర్స్ నేర్చుకొని, టైలరింగ్ సర్టిఫికేట్ ను కలిగి ఉండాలని, కనీస విద్యార్హత 5వ తరగతి కాగా కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇస్తారని తెలిపారు.

# మానవత్వం చూపిన మిత్రబృందం



కమాన్ పూర్ జనవరి 6. రామగిరి మండలం: పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం మరియు వారి భార్య తిరుప చెవిటి, ముగా అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఒసీపీ టు ,రిలే ఎ కార్మికులు , పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం మరియు వారి కుల బంధువుల సహకారంతో 40000 రూపాయలను జమ చేసి ఈరోజు తిరూపకు అందజేయడం జరిగింది.మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని ,మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం ,బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం.ఐ.ఏం బ్యానర్లు జెండాలతో నిండిన ఆరాంఘర్ చౌరస్తా

రాజేంద్రనగర్: రూ 99.74 కోట్ల ఖర్చు తో నిర్మించబడ్డ ఆరాంఝర్ జూ పార్క్ నూతన ఫ్లైఓవర్ ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్న నేపధ్యంలో ఆరాంఘర్ ప్రాంతం ఎంఐఎం బ్యానర్లు, జెండాలతో నిండిపోయింది. మొత్తం ఏం.ఐ.ఏం బ్యానర్లు జెండాలు కట్టేసిన సందర్భంగా స్థానిక రాజకీయం వేడెక్కింది. ముందుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్, ఇప్పుడు స్థానిక బీజేపీ నాయకులు ఫోన్లు చేసి మరీ చెప్పిన అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు.

# బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !




ఢిల్లీ,:పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేద్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి.

అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

## రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై దాడికి నిరసనగా రాస్తారోకో



,పెద్దపల్లి : బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా పెద్దపల్లిలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అధికార మదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీధి రౌడీల్లా రెచ్చిపోతున్నారన్నారు. నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతాం అన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవ న్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఒల్లె తిరుపతి, వేల్పుల రమేష్, పేజర్ల రాకేష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, కుమార్, మామిడి ఉమేష్, ఆడెపు రమేష్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి సంపత్, అంజి, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్, శ్రీ శైలం బ్యారేజ్ లు డ్యామేజ్ లు

నల్గొండ, కర్నూలు, జనవరి 7,: రెండు తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వేలో పలుచోట్ల డ్యామేజ్ అయింది. ఇలా గుంతలు పడడం కలవరం కలిగిస్తోంది. దీంతో స్పిల్ వే పటిష్ఠతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీకేజీ ఆందోళన కలిగిస్తోంది. 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుంచి నీటి లీకేజీ జరుగుతోంది. గతేడాది సెప్టెంబరు 18న మొదటిసారి సన్నటి ధారగా లీకేజీ ప్రారంభమైంది. ఈ లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ డ్యామ్‌ని కేంద్ర జలసంఘం, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నిపుణుల బృందం పరిశీలించింది. సాగర్ డ్యామ్ ఇంజినీర్లు గతంలో ప్రతిపాదించిన సుమారు రూ. 160 కోట్ల రూపాయల పనులు, మరమ్మతులు ఎక్కడెక్కడ అవసరమవుతాయో ఆ టీమ్ పరిశీలించింది. ఈ పనుల్లో భాగంగా, డ్యామ్ స్పిల్ వే పటిష్ఠత, గ్యాలరీ, వాటర్ లీకేజీలకు సంబంధించిన జియోగ్రాఫికల్ విశ్లేషణ, మరమ్మతులు, డ్యామ్‌లో మట్టి పూడికతీతకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను కేంద్ర జలవనరుల శాఖకు అందజేయనున్నారు.

మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని టీమ్ సాగర్‌లో పర్యటించింది. ఇదే బృందం శుక్రవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి, అక్కడి పరిస్థితులను కూడా అంచనా వేసింది.ఇక శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లీకవుతుండడం ఆందోళనకరంగా మారింది. నెల రోజుల నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంప్ మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యామ్‌లోకి నీటి మళ్లింపు కొనసాగుతోంది. పంపు మోడ్‌లో టర్బైన్ వేగంగా తిరుగుతుండటంతో.. డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ శ్లాబ్ నుంచి నీటి చుక్కలు ధారలా పడుతుండటంతో జెన్‌కో అధికారులు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే.. సర్జ్ ఛాంబర్, పెన్‌స్టాక్ గేట్లను మూసి వేసి, టర్బైన్‌లో నిలువ నీటిని పూర్తిగా తొలగిస్తే తప్ప లీకేజీ అవుతున్న ప్రాంతాన్ని గుర్తించే పరిస్థితి లేదంటున్నారు అధికారులు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాన్ని 24 ఏళ్ల క్రితం నిర్మించగా.. నీటి లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని కొందరు ఇంజనీర్లు, మాజీ ఉద్యోగులు చెబుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన కేంద్రం బృందం..దీనికి ఓ పరిష్కారం సూచించనుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాముల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపనుంది ఈ బృందం.

## మల్టీ పర్పస్ లాస్ట్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో 1969-70 మల్టీ పర్పస్ లాస్ట్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నేడు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాశక్తి దినపత్రిక మాజీ ఎడిటర్ సదుర్ల వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. బంగారు మదన్మోహన్, డి శ్రీనివాసరెడ్డి, బి. లక్ష్మయ్య, కృపాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, గోపాల్ జిరావ్ ల నేతృత్వంలో ఈ ఆత్మీయ మిత్రుల అపూర్వకలయిక అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు సోమ సుందరం ను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ తమ కుటుంబ వివరాలను ఒక్కొక్కరు వేదిక ద్వారా చెప్పారు. తమతో పాటు చదువుకున్న వారు కొందరు మరణించడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సదుర్ల వినయ్ కుమార్ విలేకరులతో చెప్పారు. ముఖ్యంగా తమ బ్యాచ్ కు చెందిన వారు పేదరికంతో ఏదైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలని తాము నిర్ణయించామని చెప్పారు. అలాగే వనపర్తి రాజభవనమైన ప్రస్తుత పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పూర్వం మాదిరిగా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలిచామన్నారు. తదుపరి తమ ఆత్మీయ సమ్మేళనంలో తప్పనిసరిగా తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని నిర్ణయించామన్నారు. అలాగే 2030 నాటికి బ్యాచ్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నందున పెద్ద ఎత్తున ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని ఆయన వివరించారు.

## తోడె వంశీకృష్ణారెడ్డి సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్**

**-వర్ధంతి సందర్భంగా క్రీడా సామాగ్రి అందజేత**




తాండూర్ : బెల్లంపల్లి మాజీ కౌన్సిలర్ తోడె వంశీకృ ష్ణారెడ్డి సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వంశీకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండలంలోని రేచిని గ్రామంలో ఆయన వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు పలు క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. క్రీడలు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకాగౌడ్, శ్రీకాంత్, షేక్ హైమద్, రమేష్ శ్రీనివాస్, కృష్ణ, లస్మక్క, మల్లక్క, శ్రావణ్, శివ, అశోక్, పర్వతాలు, సాయి, వినోద్, మనోజ్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదు


**-రవాణా శాఖ అధికారి ఎంవిఐ కాసీం**

**-తాండూర్లో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు**




తాండూర్: మత్తు పానీయాలను సేవించకుండా వాహనాలను నడపాలని మంచిర్యాల రవాణా శాఖ అధికారి ఎంవిఐ కాసీమ్ అన్నారు.ఈ మేరకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా తాండూర్లో వారోత్సవ సమావేశాలకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐ సూర్య తేజ,హోమ్ గార్డ్ రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణం



హైదరాబాద్, జనవరి 7,: హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా భావించే హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వాలు ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని చూస్తున్నాయి. ఇప్పటికే నార్త్‌కు సంబంధించిన టెండర్లకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా రానే వచ్చింది. దీంతో ఈ ట్రిపుల్ ఆర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో కూడా ఉదారంగా ఉంటాలంటూ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రతినిధులు రైతులు, ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించాలని వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని హితవుపలికారు. ఓవైపు ట్రిపుల్ ఆర్‌కు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తూనే మరోవైపు దానికి అనుసంధానంగా ఉండే రోడ్ల నిర్మాణం, వాటికి అవసరమయ్యే భూసేకరణపై కూడా రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. హైదరాబాద్‌ను కలిపే 11 రోడ్లకు ఆంటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాలని ఆదేశించారు. దీని కోసం పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలన్నారు. హ్యామ్ అంటే... హైబ్రీడ్ యాన్యుటీ మోడల్‌ను హ్యామ్ అంటారు. ట్రిపుల్ విధానంలో ఇదో రకం అన్నమాట. అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా నిర్మించే వాటిని హ్యామ్ పద్దతిలో చేపడుతుంటారు. ముఖ్యంగా దేశంలోని జాతీయ రహదారులను ఈ హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నారు. ఒక ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం ఖర్చులో 40 శాతం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ముందుగానే చెల్లిస్తారు. ఇవ్వాల్సిన మిగతా డబ్బులను విడతల వారీగా పనులు చేసిన తర్వాత ఇస్తారు. ఇలా హైబ్రీడ్ విధానంలో చెల్లింపులనే హ్యామ్ విధానం అంటారు.

ఇప్పటి వరకు భారత్‌లో అమలులో ఉన్న బీవోటి యాన్యుటీ, ఇఖఅ మోడల్‌ల మిశ్రమం. బీవోటి యాన్యుటీ విధానంలో ఓ ప్రాజెక్టును కాంట్రాక్టర్ పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత డబ్బులను విడతల వారీగా ఆరు నెలల్లో చెల్లిస్తారు. ఇఖఅ మోడల్‌లో ప్రభుత్వం నిర్మాణ ఖర్చు మాత్రమే భరిస్తుంది. టెక్నికల, సాంకేతిక సేవల ఖర్చు, యంత్రాల ఖర్చు మొత్తం కాంట్రాక్టర్ భరిస్తాడు. ప్రజాక్టు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది. ఇందులో ప్రైవేటు వ్యక్తుల పాత్ర చాలా తక్కువగా ఉ ంటుంది. ఈ రెండింటిని మేళవించే హ్యామ్ విధానం తీసుకొచ్చారు. దీని ప్రకారం మొదటి ఐదేళ్లలో వార్షిక చెల్లింపులు ద్వారా ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 40% వాటా చెల్లించేస్తుంది. డెవలపర్ పనితీరు ఆధారంగా మిగిలిన చెల్లింపు ప్రాజెక్టు తర్వాత చెల్లిస్తారు. మొదటి 40% చెల్లింపు ఐదు వాయిదాల్లో క్లియర్ చేస్తారు. మిగిలిన 60% ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత మొత్తంగా ఇచ్చేస్తారు. ఈ విధానంలో ప్రభుత్వం 40% మాత్రమే చెల్లిస్తుంది కాబట్టి నిర్మాణ దశలో డెవలపర్ మిగిలిన మొత్తానికి సర్దుకోవాల్సి ఉంటుంది. డెవలపర్‌కు తర్వతా ఎలాంటి రైట్ ఉండవు. ఇక్కడ ప్రయోజనం ఏంటంటే డెవలపర్‌కు తగినంత నగదును ముందుగా ఇస్తుంది. ఎక్కువ ఆర్థిక నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం లోకల్ రోడ్ల నిర్మాణానికి ఈ విధానాన్ని అనుసరించబోతున్నారు. మూడేళ్లలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని చెబుతున్న ప్రభుత్వం అందుకే సరైన విధానం హ్యామ్ పద్దతి అని భావిస్తోంది. ఈ విధానంలో అమరావతిలో కొన్ని ప్రాజెక్టులు చేపట్టారు. తర్వాత జగన్ సర్కారు కూడా తాగునీటి సరఫరా ప్రాజెక్టును కూడా ఈ విధానంలో చేపట్టింది. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టే జాతీయ రహదారులు తప్ప వేరే ఏ పెద్ద ప్రాజెక్టులు కూడా ఈ విధానంలో త్వరితగతిన పూర్తి కాలేదు. జాతీయ రహదారుల నిర్మాణానికి అనురి స్తున్న హ్యామ్ విధానాన్నే రాష్ట్ర రహదారులకు వర్తింపజేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. వరదలకు పాడైన రోడ్లు, శిథిలావస్థకు చేరిన వంతెనలు, రిపేర్లకు అవసరమైన నగదు విడుదల చేసి కేంద్రం రావాల్సిన నిధులను కూడా సాధించుకోవాలని సూచించారు.

# కన్ఫ్యూజన్ లో గులాబీ కేడర్




హైదరాబాద్, జనవరి 7, :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారా? పార్టీ వ్యవహరాలను కేటీఆర్ లేదా కవితకు అప్పగించారా? పార్టీ కేడర్ ఎందుకు కన్ఫ్యూజన్‌లో పడింది? సీఎం రేసు కోసం కేటీఆర్–కవిత పోటీ పడుతున్నారా? ఇదే చర్చ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను వెంటాడుతోంది.అధికారం పోయిన తర్వాత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది బీఆర్ఎస్. నేతల వలసలు కాసేపు పక్కన బెడితే.. వయోభారం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ మునుపటి మాదిరిగా రాజకీయాల్లో యాక్టివ్ కాలేకపోతున్నారు.ఇక అసలు విషయానికొద్దాం.. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, రెండు వారాల కిందట ఫ్యామిలీ సభ్యులతో కేసీఆర్ సమావేశమయ్యార. దీనికి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు మరో ముగ్గురు కీలక నేతలు హజరయ్యారు. అనారోగ్యం, వయోభారం కారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఆలోచన బయటపెట్టారట. పార్టీకి కావాల్సిన సలహాలు మాత్రం ఇస్తానని, మీ ముగ్గురు పార్టీ వ్యవహారాలు చూసుకోవాలని చెప్పారట పెద్దాయన.ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా తాను కొద్దిరోజులు కంటిన్యూ అవుతానని అన్నారట. వీలు కుదిరినప్పుడు అసెంబ్లీకి వచ్చి వెళ్తానని, సమావేశాలు సైతం మీరే చూసుకోవాలని తెలిపారట. అయితే పార్టీలో ఎవరికి ఏయే పదవులు అన్నదానిపై నోరు ఎత్తలేదని తెలుస్తోంది.ఇటీవల మీడియాతో చిట్ చాట్ చేసిన కేటీఆర్, ప్రస్తుతం కేసీఆర్ రెస్టు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాదు పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని చెప్పడం వెనుక ఉద్దేశం ఇదేనని అంటున్నారు. దీంతో అధ్యక్షుడు పోటీకి కేటీఆర్–కవిత మధ్య పోటీ నెలకొందని తెలుస్తోంది.కార్యకర్తలతో సమావేశం పెట్టినప్పుడల్లా హార్డ్ కోర్ అభిమానులు మాత్రం కేటీఆర్ సీఎం.. కవిత సీఎం స్లోగన్ చేయడం కూడా అధిపత్యం ఎవరి ఎత్తులు వారు వేస్తున్నట్లు చెబుతున్నారు పార్టీ నేతలు. జరుగుతున్న పరిణామాలను గమనించిన కారు పార్టీ కార్యకర్తలు కాసింత డైలామాలో పడిపోయారు. రేపోమాపో స్థానిక ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల ముందు ఈ తరహా కన్ఫ్యూజన్ కరెక్ట్ కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనివల్ల కేడర్ చెదిరిపోయే పరిస్థితి తలెత్తవచ్చని అంటున్నారు.పార్టీ వ్యవహారాలు కేటీఆర్–కవిత చుట్టూ తిరగడంతో హరీష్‌రావు మద్దతుదారులు ఆసక్తి గమనిస్తున్నారు. పార్టీలో ఇంత జరుగుతున్నా, తమ అభిమాన నేత నోరు మెదప పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీనిపై అప్పుడే పార్టీలో చిన్నపాటి చర్చ మొదలైపోయిందిఒకప్పుడు రూరల్‌గా బలంగా ఉండేది కారు పార్టీ. మొన్నటి ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఝలక్ ఇచ్చారు. ఈ క్రమంలో పార్టీలో అంతర్గత వ్యవహారాలు కేడర్‌తోపాటు నేతలకు మింగుడుపడడం లేదు. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వెయిట్ అండ్ సీ.

# కోటి మంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్




గుంటూరు, జనవరి 7, :

తెలుగుదేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలు ఉన్నారు. సభ్యత్వ నమోదులో ఆ పార్టీ చరిత్ర సృష్టించింది. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని టీడీపీ తెలిపింది. 2024 ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియాల్సి ఉన్నప్పటికీ ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజులు పొడిగించినట్లుగా టీడీపీ ప్రకటించారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో దాదాపు కోటి మంది వరకు సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ మేరకు కోటి మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటికే యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. టీడీపీ కార్యకర్తలు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోతే పార్టీ ఆఫీసును సంప్రదించడం లేట్ కావడంతో పాటు పలు పత్రాలను సేకరించడంలో ఇబ్బంది పడుతూంటారు. అందుకే అవగాహన కోసం ముందుగానే టీడీపీ కీలక విషయాలను వెల్లడించారు. కార్యకర్తలు ప్రమాద బీమా పొందేందుకు అవసరమైన పత్రాలు, మార్గదర్శకాలను వెల్లడించింది. ప్రమాద బీమా పొందేందుకు బాధిత కుటుంబం ఎఫ్ఐఆర్ కాపీతో పాటు ఎస్.ఐ సంతకం, స్టాంప్ తో కూడిన ఫిర్యాదు లేఖ, శవ పంచనామా, పోస్ట్ మార్టమ్ నివేదిక, మండల రెవెన్యూ అధికారి జారీ చేసిన అసలు మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం(ఫ్యామిలీ సర్టిఫికెట్) సమర్పించాల్సి ఉంటుంది. వీటితో పాటు ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అందించాల్సి ఉంటుంది. ప్రమాద వార్తను కవర్ చేసిన న్యూస్ పేపర్ కటింగ్ లు, ప్రమాదం జరిగినప్పుడు తీసిన 2 ఫోటోలను జత చేయాలి. వీటితో పాటు నామినీ ఆధార్, ఓటర్ కార్డ్, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, పాన్ కార్డు అందించాలి. ఆయా పత్రాలన్నీ ఒక సెట్ ఒరిజినల్, 2 సెట్లు జిరాక్స్ కాపీలు జతపరచాలి. ఏదైనా ప్రమాదంలో వ్యక్తి మరణించినప్పుడు 15 రోజుల్లో తెలియపరచాలని, ప్రమాదం జరిగిన 30 రోజుల్లోగా నామినీ స్వయంగా డాక్యుమెంట్లు తీసుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సంప్రదించాలని వెల్లడించింది. ఏదైనా సమాచారం కోసం 7306299999 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపింది.

# పొగ మంచు వేళ.. ప్రయాణం జాగ్రత్త!

**చలి విపరీతంగా పెరుగుతున్న వేళ ఎటుచూసినా పొగమంచే కనిపిస్తోంది. ముఖ్యంగా వాహనదారులకు ఈ పొగమంచు అనేక ఇబ్బందులను కలిగిస్తుంది. అలసత్వంగా ఉంటే ప్రమాదాల బారిన పడతారు. పొగమంచు నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం..**



విజయవాడ, జనవరి 7,:

సొంత కార్లు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు సాధ్యమైనంత వరకు అర్ధరాత్రి, తెల్లవారుజాము ప్రయాణాలు మానేయడం మంచిది. మంచు పడుతున్నప్పుడు ఫాగ్‌లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.కొన్ని సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించవు. అలాంటప్పుడు అతివేగంతో వాహనం అసలు నడపకూడదు. ఒక్కోసారి రోడ్డుపై పడిన మంచుతో వాహనం జారిపడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పరిమిత వేగంలో వాహనం నడపాలి. సాధారణంగా బ్రేక్ వేస్తే కనీసం 50 అడుగుల దూరంలో వాహనం ఆగుతుంది. అతి వేగంగా ఉన్నప్పుడు 90 అడుగుల దూరంలో నిలుస్తాయి. అంటే సడన్‌గా బ్రేకులు వేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదు. కాబట్టి సాధారణ వేగంలో వాహనాలు నడిపితేనే నియంత్రణ సాధ్యమవుతుంది. ఈ కాలంలో వాహన సామర్థ్యం సరిగా ఉండేలా చూసుకోవాలి. 'వైపర్లు సరిగ్గా పనిచేస్తున్నాయా? బ్రేకులు సమస్యల్లేకుండా ఉన్నాయా లేదా' అని చెక్ చేసుకోవాలి? కారులో వెళ్లేటప్పుడు హీటర్ ఉపయోగించాలి. దీనివల్ల ముందు అద్దాలు ఆవిరిపట్టకుండా ఎదుటి వాహనాలను సరిగ్గా గమనించేందుకు వీలు ఉంటుంది. పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఓవర్‌టేక్ చేయవద్దు. పొగమంచులో దూరాన్ని నిర్ధారించడం కష్టం. కాబట్టి ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం. ముందున్న ఇతర వాహనాల డ్రైవర్లు పరధ్యానంలో ఉంటే ఢకొనే అవకాశాలు పెరుగుతాయి. మంచు కురుస్తున్న సమయంలో 'లో బీమ్ హెడ్‌లైట్స్'ను ఉపయోగించాలి. హై బీమ్ హెడ్‌లైట్స్ ఆన్ చేస్తే మంచు తుంపర్లు రిఫ్లెక్ట్ అవుతాయి. ఈ కారణంగా ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందిగా మారుతుంది. కాబట్టి మంచు కురిసే సమయంలో టేల్ లైట్, బ్లింకర్స్‌ను ఉపయోగించడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వాహనాలను డ్రైవింగ్ చేసే సమయంలో స్మార్ట్ ఫోన్ వినియోగం, ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వినడం లాంటివి చేయకూడదు. వీటివల్ల బయటి శబ్దాలు వినిపించవు. కాబట్టి విండోను కాస్తయినా డౌన్ చేయాలి దీనివల్ల బయట వాహనాల శబ్దాలు వినిస్తాయి. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఎదురుగా ఉండే వాహనాల మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ అవతలి వ్యక్తులు సడెన్ బ్రేక్‌లు వేస్తే, వాహనం కంట్రోల్ కావాలంటే కచ్చితంగా గ్యాప్ ఉండాలి. వాహనాల మధ్య గ్యాప్ ఉండకపోతే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. వాహనాలకు లైట్ ఇండికేటర్స్ సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. రోడ్డు లైన్ మారుతున్న సమయంలో లేదా మలుపులు ఉన్న చోట ఇండికేటర్స్ వేయడం ద్వారా ఇతర వాహనదారులను అలర్ట్ చేయొచ్చు. దీనివల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు. మంచు కురుస్తున్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదు. ఒకవేళ రోడ్డు పక్కన పార్కింగ్ చేయాల్సి వస్తే ఇండికేటర్స్‌ను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంకుల వద్ద ఆగడం మంచిది.

# తెలంగాణలో హరిగోస పడుతున్న వైద్య విద్యార్థులు

**అక్రమంగా కళాశాలల్లోనే ఒరిజినల్ సర్టిఫికెట్స్**

**కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటివేత**

**ఒరిజినల్స్ కు లక్షల్లో డిమాండ్ చేస్తున్న వైనం**

**అవకాశాలు చేజారి పోతున్నాయంటూ విద్యార్థుల ఆవేదన**

**రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తులు**

**ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్న బాధిత విద్యార్థులు**



హైదరాబాద్, జనవరి 7, :



*వైద్యో నారాయణ హరి అంటారు కానీ తెలంగాణ రాష్ట్రంలో అదే వైద్య విద్యార్థులు హరిగోస పడుతున్నారు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారతదేశంలో గొప్ప ప్రజాస్వామ్యం పరిడవిల్లుతోందని ప్రపంచ వేదికల పైన ఉచిత ప్రసంగాలు చేస్తున్న స్థితిని చూసిన మన భారతమాత కన్నీరు పెడుతోందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తొండ ముదిరి ఊసరవెల్లి ఐన చందంగా చిరు వ్యాపారస్తులుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించి బడా వ్యాపారస్తులుగా అనతి కాలంలోనే ఎదిగిపోతున్నారు. అంతటితో ఆగకుండా వారి వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత రెట్టింపు చేసుకోవడానికి రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేస్తున్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంట్లలో అడుగు పెట్టి వారి వ్యాపార సామ్రాజ్యానికి అనుకూల చట్టాలను తయారు చేసుకుంటున్నారు. ఆ చట్టాలను వారి చుట్టాలుగా వాడుకుంటున్నారు.*

ముఖ్యంగా ఈ అప్రజాస్వామిక,అసాధారణ పోకడలు ఈ తెలుగు రాష్ట్రల్లో జోరందుకున్నాయి.గత అర్ధ దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో చోటు చేసుకున్న అసహజ పరిణామాలే ఇందుకు చక్కని ఉదాహరణ. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలనే పేద,మధ్య తరగతి తల్లిదండ్రుల కోరికనే తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల కు అందివచ్చిన అవకాశంగా మారింది.ఉదాహరణకు "ఏ" అనే ఒక కోర్సు కు అప్పటివరకు ఆరు లక్షల చిల్లర ఉన్న ఫీజును అమాంతం 12 లక్షల వరకు పెంచి తీసుకోవడానికి అప్పటి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడకుండా , స్వార్థ ప్రయోజనాల కోసం,రాజకీయ మిత్రుల స్వప్రయోజనాల కోసం మాత్రమే తీసుకున్న నిర్ణయం అని ఇట్టే అర్థం అవుతుంది.ఒకవేళ పెంచాల్సిన అవసరం వస్తే యాభై వేలో,లక్షనో పెంచాలి కానీ అమాంతం ఉన్న ఫీజును రెట్టింపు చేయడం అంటే మమ్మల్ని దారి దోపిడీ చేసి దండుకోవడమేనని బాధిత వైద్య విద్యార్థినీ,విద్యార్థులు వారి ఆవేదనను వెలిబుచ్చుతున్నారు.ఇదిలా ఉండగా కొంతమంది విద్యార్థులు ఇదే అంశంపై న్యాయస్థానాలను ఆశ్రయించగా విద్యార్థులకు అనుకూలంగా తీర్పులు సైతం వచ్చినట్లు తెలుస్తోంది. న్యాయస్థానాల తీర్పులు సైతం గత ప్రభుత్వ హయాంలో అమలుకు నోచుకోలేదని వైద్య విద్యార్థులు వాపోతున్నారు. తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఏ మాత్రం వెనక్కి తగ్గకపోగా పెంచిన ఫీజులు కట్టాల్సిందేనని తెగేసి చెబుతున్నారు.న్యాయస్థానం తీర్పు వచ్చింది కదా అని ఎవరైనా ఎదురు మాట్లాడే ప్రయత్నం చేస్తే,మేము సుప్రీంకోర్టుకు వెళ్తున్నాం అక్కడ చూసుకుంటామని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు.కొంతమంది తల్లిదండ్రులు బ్యాంకు గ్యారంటీలను సైతం ఇచ్చి ఉన్నారు కనుక భవిష్యత్తులో ఉన్నత న్యాయస్థానాలు ఏ తీర్పు ఇచ్చిన ,ఆ తీర్పుకు కట్టుబడి అదనపు ఫీజు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులు చెబుతున్న మాటలను ప్రవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

**అక్రమంగా కళాశాలల వద్దే ఒరిజినల్ సర్టిఫికెట్స్:**

ఎస్సెస్సి నుండి మొదలుకొనిఅన్ని స్టడీ సర్టిఫికెట్స్ తాము వైద్య విద్యను అభ్యసించిన ప్రైవేటు మెడికల్ కళాశాలలోనే ఉండడంతో అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా మారామని వారి ఆవేదనను, ఆందోళన వెలిబుచ్చున్నారు.ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేనికారణంగామాకు అందివ చ్చిన అవకాశాలు సైతం చేజారి పోతున్నాయం టున్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ కోసం కళాశాలల వద్దకు వెళ్తే కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటి వేస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన సైతం పనిచేయడా నికి కూడా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఉంటేనే అవకాశాలు కల్పిస్తున్నారు.ఏ మాత్రం పనికిరాని కస్టోడియన్ సర్టిఫికెట్ ను విద్యార్థుల చేతిలో పెట్టి తమ పని అయిందని చేతులు దులుపుకుం టున్నారన్నారు.దీంతో అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా తమ పిల్లలు మిగిలిపోతున్నారని తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణనాతీతం అనే చెప్పవచ్చు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి:**

గత ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు అనుకూలంగా, ఉన్న ఫీజుని అమాంతం రెట్టింపు చేసి మమ్మల్ని ఆర్థిక దోపిడీ చేసే ప్రయత్నం చేసిందన్నారు.గత ప్రభుత్వానికి పలుమార్లు మా సమస్యను విన్నవించినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ దఫా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా యొక్క పిల్లల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకే ప్రవేట్ మెడికల్ కళాశాలలు ఉన్నందున మా గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. అన్ని వైద్య విద్య అర్హతలు ఉండి,రోడ్డున పడ్డ మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ ముఖ్యమంత్రిని సవినయంగా వేడుకుంటున్నారు.

**ఉద్యమ కార్యాచరణకు సమాలోచనలు :**

గత అనేక పర్యాయాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెడచెవిన పెడుతుండడంతో బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యలో ఖమ్మం కేంద్రంగా బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొనిభవిష్యత్తు ఉద్యమకార్యాచరణను ఏ విధంగా చేయాలి అనే దానిపై సమాలోచనలు చేసుకున్నట్లు తెలు స్తోంది. ఒరిజినల్ సర్టిఫికెట్స్ , ప్రభుత్వం ద్వారాకళాశాలలు పొందిన ఫీజు రియంబర్స్మెంట్ అక్రమాలపై, తదితర సమస్యలపై ఆందోళనలు చేయడానికి టైం టేబుల్ తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

**వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం**

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు**



హైదరాబాద్,జనవరి7:

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

విశ్వజ

# ముదురు పాకాన పడకుండా...

కొత్త సంవత్సరంలో పాత రుగ్మతలతో అడుగు పెడుతున్నారా? మధుమేహం లాంటి ఆరోగ్య సమస్యలు వెన్నంటే ఉంటాయి కాబట్టి, ఈ రుగ్మతను అదుపులో పెట్టుకుంటూ, కొత్త ఏడాదిని ఆరోగ్యకరంగా ఎలా కొనసాగించాలో తెలుసుకుందాం!

మధుమేహంలో ముందస్తు లక్షణాలేవీ కనిపించవు. కాబట్టి సాధారణ ఆరోగ్య పరీక్షల్లో మధుమేహం లేదా మధుమేహం ముందరి దశ బయటపడుతూ ఉంటాయి. అయితే మధుమేహం లేనప్పుడు, దాని ఫలితంగా ఎటువంటి ఆరోగ్య సమస్యలూ తలెత్తనప్పుడు, ముందుగానే జాగ్రత్తలు ఎందుకు పాటించాలి? అని ప్రశ్నించేవారూ ఉంటారు. కానీ ప్రి డయాబెటిక్, కచ్చితంగా డయాబెటిక్‌కు దారి తీస్తుంది. అయితే మధుమేహ ముందరి దశ, మధుమేహానికి దారి తీసే పరిస్థితిని వాయిదా వేయడానికి ముందస్తు జాగ్రత్తలు ఎంతో బాగా దోహదపడతాయి. మధుమేహులు ఎలాంటి ఆహార, ఆరోగ్య, వ్యాయామ నియమాలు పాటిస్తున్నారో అవే నియమాలను ప్రిడయాబెటిక్స్ కూడా అనుసరించడం మొదలుపెట్టాలి. అలాగే మధుమేహుల మాదిరిగానే 3 నుంచి 6 నెలలకోసారి మధుమేహాన్ని పరీక్షించుకుంటూ ఉండాలి. ప్రిడయాబెటిక్స్, డయాబెటిక్స్‌లా మందులు వాడుకోవలసిన అవసరం లేకపోవడం మినహా మిగతా నియమాలన్నీ తూచతప్పకుండా పాటించాలి.

**లక్షణాలు కొందర్లోనే...**

మధుమేహులు అందర్లో లక్షణాలు కనిపించాలనే నియమమేమీ లేదు. వంద మంది మధుమేహుల్లో కేవలం ఇరవై మందికే మధుమేహ లక్షణాలు బయల్పడతాయి. కాబట్టి మధుమేహాన్ని ముందస్తుగానే గుర్తించాలంటే 40 ఏళ్ల నుంచి ప్రతి ఏడాదీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. కుటుంబ చరిత్రలో మధుమేహం ఉన్నవాళ్లు 35 ఏళ్ల నుంచే, వార్షిక పరీక్షలు చేయించుకోవడం మొదలుపెట్టాలి. టైప్1 మధుమేహం సాధారణంగా 15 ఏళ్ల లోపు పిల్లల్లో కనిపిస్తూ ఉంటుంది. క్లోమంలో ఇన్సులిన్ ఏమాత్రం తయారు కాని పరిస్థితి ఇది. బరువు తగ్గడం, కడుపు నొప్పి, వాంతులతో వైద్యులను సంప్రతించి, పరీక్షలు చేయించుకున్నప్పుడు, ఈ మధుమేహం బయల్పడుతూ ఉంటుంది. వీళ్లకు నోటి మాత్రలు పని చేయవు. కాబట్టి ఇన్సులిన్ ఇవ్వవలసి వస్తుంది. టైప్2 మధుమేహుల్లో కేవలం 20 శాతం మందిలోనే ఆకలి పెరగడం, అతి మూత్రం, దాహం పెరగడం లాంటి లక్షణాలతో వ్యాధి బయల్పడుతూ ఉంటుంది. మిగతా 80 శాతం మందికీ ఆరోగ్య ఏపరీక్షల ద్వారా సమస్య బయల్పడుతూ ఉంటుంది. వీళ్లలో హెచ్‌బిఎ1సి 6.4 కంటే ఎక్కువ ఉన్నప్పుడు, మందులు మొదలుపెట్టుకుంటూ, ఆహార, వ్యాయామ నియమాలు పాటించాలి.

**పరీక్షలు క్రమం తప్పకుండా...**

మధుమేహ మాత్రలు వాడుకోవడం ముఖ్యమే అయినా ఆహార నియమాలు పాటించడం, వ్యాయామం చేయడం, ఒత్తిడి తగ్గించుకోవడం లాంటి అంశాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. మందుల్లో కూడా దాదాపు 7 రకాలుంటాయి. ఆహారపుటలవాట్లు, బరువు, దైనందిన జీవితం ఆధారంగా వైద్యులు నిర్దిష్ట మందులను సూచిస్తూ ఉంటారు. అయితే కొత్తగా మందులు మొదలుపెట్టినవాళ్లు వైద్యుల సూచించినంత కాలం అవే మందులు వాడుకుంటూ, మధుమేహ పరీక్షలు చేయించుకుంటూ ఉంటే సరిపోతుంది. కానీ ఐదు నుంచి పదేళ్లుగా మధుమేహంతో బాధపడుతున్నవాళ్లు, మధుమేహం హెచ్చుతగ్గులకు లోనవుతున్న వాళ్లు మందులు వాడుకుంటూనే, ప్రతి మూడు నెలలకూ మధుమేహాన్ని పరీక్షించుకుంటూ, ఏడాదికోసారి కొన్ని అదనపు పరీక్షలు కూడా చేయించుకుంటూ ఉండాలి. ఈ కోవకు చెందిన వాళ్లలో మధుమేహం ప్రభావంతో ఇతర ప్రధాన అంతర్గత అవయవాల మీద ప్రభావం పడుతుంది. కాబట్టి ఏడాదికోసారి కళ్లు, మూత్రపిండాలు, కాలేయం, గుండె పరీక్షలు కూడా చేయించుకుంటూ ఉండాలి.

**సిజిఎమ్ తోడ్పాటుతో...**

ఏళ్ల తరబడి ఆహార నియమాలను కచ్చితంగా పాటించలేక విసిగిపోయి, నచ్చినట్టు తినేసేవాళ్లలో, వ్యాయామాన్ని నిర్లక్ష్యం చేసేవాళ్లలో, ఒత్తిడిని అదుపులో పెట్టుకోలేకపోయిన వాళ్లలో మధుమేహం హెచ్చుతగ్గులకు లోనవుతూ ఉంటుంది. ఇలాంటి వ్యక్తుల కోసం తాజాగా సిజిఎమ్ (కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటరింగ్) అనే నానో చిప్ అందుబాటులోకొచ్చింది. 10 నుంచి పదేళ్ల పాటు పని చేసే ఈ నానోచిపను భుజానికి అంటించుకుని, సంబంధిత సాఫ్ట్‌వేర్‌ను ఫోన్లో ఇన్‌స్టాల్ చేసుకుని, చక్కెర మోతాదుల్లో హెచ్చుతగ్గులను పరీక్షించుకోవచ్చు. ఆ వివరాల ఆధారంగా చక్కెర పెరిగిన సమయాలు, కారణాలను గుర్తించి, చక్కెరను స్థిరీకరించే మందులను వైద్యులు సూచిస్తారు. చక్కెర హెచ్చుతగ్గులకు లోనయ్యే వారికీ, ఇన్సులిన్ తీసుకుంటున్న వాళ్లకూ సిజిఎమ్ ఎంతో బాగా అక్కరకొస్తుంది.



**షిఫ్టుల్లో పని చేస్తున్నప్పుడు...**

ప్రత్యేకించి రాత్రంతా మేలుకుని పని చేస్తూ, పగలు నిద్రపోయే ఉద్యోగులు మధుమేహం అదుపు తప్పకుండా ఉండడం కోసం కొన్ని ఆహార నియమాలు పాటించాలి. రాత్రి పనిలోకి దిగే ముందు, కడుపు నిండా భోంచేయొచ్చు. అయితే తెల్లవారిన తర్వాత, నిద్రకు ఉపక్రమించబోయే ముందు భారీ భోజనం చేయకూడదు. బదులుగా వీలైనంత తేలికపాటి అల్పాహారం మాత్రమే తీసుకోవాలి. ఉదయం నిద్రపోయే ముందు కడుపు నిండా తింటే, నిద్రపోయినంత సేపు, ఆరు నుంచి ఏడు గంటల పాటు రక్తంలో చక్కెర మోతాదులు అధికంగానే ఉండిపోతాయి. కాబట్టి పగటి షిఫ్టుల్లో పని చేసే వాళ్లైనా రాత్రి షిఫ్టుల్లో పని చేసేవాళ్లైనా నిద్రకు ముందు భారీ భోజనానికి బదులుగా అల్పాహారమే తీసుకోవాలి.

**ఈ నియమాలు తప్పనిసరి**

చక్కెర: చక్కెరతో శరీరానికి అదనంగా ఎలాంటి ప్రయోజనం ఉండదు. పైగా మనం తినే పిండిపదార్థాల్లో చక్కెర ఉంటుంది. కాబట్టి నేరుగా చక్కెర తీసుకోవలసిన అవసరం లేదు.

పిండిపదార్థాలు: ప్రత్యేకించి నిద్రకు ముందు వీలైనంత తక్కువ పిండిపదార్థాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. మరీ ముఖ్యంగా బియ్యం ఆధారిత పదార్థాలు మానేయాలి. అన్నానికి బదులుగా టిఫిన్ తింటున్నాం కాబట్టి ఫరవాలేదు అనుకునేవాళ్లూ ఉంటారు. కానీ ఇడ్లీ, దోశల్లాంటివి కూడా బియ్యంతోనే తయారవుతాయనే విషయాన్ని వాళ్లు గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి రాత్రి భోజనంలో సాధ్యమైనంత తక్కువ పిండిపధార్థాలు ఉండేలా చూసుకోవాలి. వీలైతే పిండిపదార్థాలను పూర్తిగా మానేయాలి.

గ్లైసెమిక్ ఇండెక్స్: అన్నానికి బదులుగా చపాతీలు, పుల్కాలు తినొచ్చు. అన్నంలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ. కానీ చపాతీలు, పుల్లాల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కాబట్టి రక్తంలో చక్కెరలు పెరగకుండా ఉంటాయి.

పండ్లు: మామిడి, ద్రాక్ష, సపోటా, అరటి, పైనాపిల్‌లు తినకపోవడమే మేలు. వీటికి బదులుగా బొప్పాయి, యాపిల్, జామ పండ్లు రోజూ తినొచ్చు. ఈ పండ్లను రోజుకొకటి చొప్పున తినొచ్చు. కానీ రసం తీసి తాగకూడదు. గ్లాసుడు రసం కోసం మూడు నాలుగు పండ్లు అవసరమవుతాయి. కాబట్టి నేరుగా పండునే తినాలి. అలాగే కాలానుగుణంగా దొరికే పండ్లను పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. వారానికి ఒకట్రెండు పండ్ల ముక్కలను తినడం వల్ల నష్టం ఉండదు.

**ఇన్సులిన్ పంప్స్**

టైప్1 మధుమేహులు, ఏళ్ల తరబడి మధుమేహంతో బాధపడుతూ, నోటి మాత్రలు పని చేయని వారికీ ఇన్సులిన్ ఇవ్వవలసి వస్తుంది. ఈ కోవకు చెందిన వాళ్లు రోజులో మూడు నుంచి నాలుగు సార్లు ఇన్సులిన్ తీసుకోవలసి వస్తుంది. ఇలా ఇన్సులిన్ తీసుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొనేవారి కోసం కొత్తగా ఇన్సులిన్ పంప్స్ అందుబాటులో కొచ్చాయి. శరీరంలో పొట్ట దగ్గర అమర్చుకునే ఈ పరికరం రక్తంలోని చక్కెరలను పరిశీలిస్తూ, తగిన మోతాదులో ఇన్సులిన్‌ను విడుదల చేస్తూ ఉంటుంది.

**కృత్రిమ చక్కెర ప్రమాదమే!**

చక్కెరకు బదులుగా పలు రకాల కృత్రిమ చక్కెరలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ సురక్షితమైనవేనని అనుకోకూడదు. కృత్రిమ స్వీటెనర్ల వల్ల పలురకాల దుష్ప్రభావాలున్నట్టు పలు అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. వీటి వల్ల రక్తంలోని చక్కెరలు హెచ్చుతగ్గులకు లోనవడంతో పాటు థైరాయిడ్, క్లోమ క్యాన్సర్ల ముప్పు కూడా పొంచి ఉంటుంది. కాబట్టి కృత్రిమ చక్కెరలతో పాటు, షుగర్ ఫ్రీ స్వీట్లు, బెల్లం, తాటి బెల్లం, పటికలను కూడా తీసుకోకూడదు.

**వ్యాయామం ఎంత?**

మధుమేహులు వారంలో కనీసం వారంలో ఐదు రోజులు, 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. అయితే కొంతమందికి అంత సమయం కూడా దొరకకపోవచ్చు. అలాంటివాళ్లు రోజుకు కనీసం 20 నిమిషాలైనా వ్యాయామానికి కేటాయించాలి. అలాగే వ్యాయామం క్రమం తప్పకుండా చూసుకోవాలి. ఐదు రోజుల పాటు ఎలాంటి వ్యాయామం చేయకుండా శని, ఆది వారాల్లో గంట చొప్పున వ్యాయామం చేస్తే ఫలితం ఉండదు.

**ఒకటికి రెండు మాత్రలు**

'ఒకటికి రెండు మాత్రలు వేసుకుంటే సరిపోతుందిలే' అనే ఆలోచనతో తీపి తినేసేవాళ్లూ ఉంటారు. కానీ బిపి మాత్రలు, చక్కెర మాత్రలు వైద్యులు సూచించిన మోతాదు మించి వాడుకోకూడదు. తీపి తినడం వల్ల రక్తంలో చక్కెర పెరిగితే వెంటనే ముంచుకొచ్చే ముప్పేమీ ఉండదు. కానీ ఒక స్వీటు తిని ఒకటికి రెండు చక్కెర మాత్రలు వేసుకుంటే, రక్తంలో చక్కెర మోతాదు పడిపోయి, అత్యవసర వైద్య పరిస్థితికి దారితీసే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎప్పుడైనా స్వీటు తిన్నా, రక్తంలో చక్కెర పెరిగి, తర్వాత నెమ్మదిగా దానంతటదే తగ్గిపోతుంది. కాబట్టి కంగారు పడవలసిన అవసరం లేదు. అలాగని స్వీట్లు కూడా తరచూ తినకూడదు.

వ్యాపారం

## మతిపోగొట్టే ప్లాన్.. రూ.321కే ఏడాది వ్యాలిడిటీ.. ఉచిత కాల్స్, డేటా.. షరతులు వర్తిస్తాయ్.. ఎవరికో తెలుసా?




జియో, ఎయిర్‌టెల్, వీలు తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచినప్పటి నుండి మిలియన్ల మంది వినియోగదారులు చౌకైన ప్లాన్‌ల కోసం BSNL వైపు మొగ్గు చూపుతున్నారు. కస్టమర్లను ఆకర్షించేందుకు బీఎస్ఎన్ఎల్ తన ప్లాన్ ధరలను మార్చలేదు. కంపెనీ ఇప్పటికీ పాత ధరకే రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. అంతేకాదు కొన్ని చౌకైన ప్లాన్‌లను అందిస్తోంది..

ప్రైవేట్ టెలికాం కంపెనీల ఖరీదైన రీఛార్జ్‌తో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ ధరల కోసం చూస్తున్న వారు బీఎస్ఎన్ఎల్ వైపు వెళ్తున్నారు. ప్రభుత్వ టెలికాం సంస్థ భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL) అనేక చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ ప్లాన్‌లలో డేటా, కాలింగ్‌తో పాటు, దీర్ఘ కాల వ్యాలిడిటీ ప్రయోజనం కూడా ఉంది. అత్యంత చౌకైన ప్లాన్ గురించి తెలుసుకుందాం. ఇందులో కంపెనీ ఒక సంవత్సరం చెల్లుబాటుతో పాటు డేటా, కాలింగ్‌ను అందిస్తోంది.

BSNL రూ. 321 ప్లాన్

ప్రభుత్వ టెలికాం కంపెనీ కేవలం రూ.321కే ఏడాది చెల్లుబాటును ఇస్తోంది. అంటే రూ.321కి యూజర్లు 365 రోజుల వ్యాలిడిటీని పొందవచ్చు. అంతేకాదండోయ్.. ప్రతి నెలా ప్లాన్‌లో 15GB డేటా, ఉచిత కాలింగ్, 250 SMSలు కూడా అందుబాటులో ఉన్నాయి. రోజుకు రూ. 1 కంటే తక్కువ ధరతో పొందవచ్చు. కానీ ఇది అందరికి అనుకుంటే పొరపాటే. మరి ఎవరెవరికి వర్తిస్తుందో తెలుసా..? ఈ ఆఫర్ తమిళనాడు పోలీసులకే చెల్లుబాటు కావడం గమనార్హం. వారి కోసం ప్రత్యేకంగా ఈ ప్లాన్ ను అందిస్తోంది. ఇంకో విషయం ఏంటంటే ఈ ప్లాన్‌లో కేవలం బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఫోన్ నంబర్లకు మాత్రమే ఏడాది పాటు ఉచితం. ఇతర నెట్‌వర్క్ నెంబర్లకు కాల్ చేయాలంటే నిమిషానికి 7 పైసలు, ఎస్టీడీ కాల్‌లకు నిమిషానికి 15 పైసలు చొప్పున వసూలు చేస్తోంది.

నూతన సంవత్సరం సందర్భంగా రూ.2,399 ప్లాన్‌లో లభించే ప్రయోజనాలను BSNL పెంచింది. ఇప్పుడు కంపెనీ 395 రోజులకు బదులుగా 425 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. అదేవిధంగా 790GB డేటాకు బదులుగా, 850GB డేటా అందిస్తోంది. ఈ ప్రయోజనాలను పొందడానికి కస్టమర్‌లు ఎలాంటి అదనపు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ ఆఫర్ జనవరి 16 వరకు అందుబాటులో ఉంటుంది. మీరు ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలనుకుంటే, మీరు జనవరి 16లోపు రీఛార్జ్ చేసుకోవాలి. మీరు ఈ రీఛార్జ్ చేసిన తర్వాత మీరు 2025లో మళ్లీ రీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదు.

రూ. 277 ప్లాన్:

న్యూ ఇయర్ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ మరో ఆఫర్‌ను విడుదల చేసింది. ఇందులో రూ.277 రీఛార్జ్ చేసుకుంటే 120జీబీ ఉచిత డేటా, అపరిమిత ఉచిత కాలింగ్‌ను వినియోగదారులు పొందుతున్నారు. ఈ ఆఫర్ జనవరి 16 వరకు అందుబాటులో ఉంటుంది.

## థాయిలాండ్ కు పర్యాటకుల క్యూ.. 2024లో ఎంతమంది సందర్శించారంటే..?

ఉరుకులు, పరుగుల జీవితంలో పడి కొట్టుమిట్టాడుతున్న వారందరూ ఏ మాత్రం ఖాళీ దొరికినా పక్షుల్లా ఎగిరిపోవాలనుకుంటారు. ముఖ్యంగా విదేశాల్లో పర్యటించడానికి ఆసక్తి చూపుతారు. అక్కడి అడవులు, బీచ్ లు, ఇతర చారిత్రక ప్రదేశాల్లో విహరించాలనుకుంటున్నారు. ఇలాంటి వారందరికీ థాయిలాండ్ ఘన స్వాగతం పలుకుతోంది. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఆ దేశానికి వెళ్లడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024లో దాదాపు 35 మిలియన్ల అంతర్జాతీయ పర్యాటకులు థాయిలాండ్ వెళ్లారు.

థాయిలాండ్ కు ప్రధాన ఆదాయ వనరు పర్యాటకమే. కోవిడ్ మహమ్మారి రాక ముందు అనేక లక్షల మంది పర్యాటకులు ఆ దేశానికి వెళ్లేవారు. అక్కడి బీచ్ లు, అందమైన ప్రదేశాల్లో సందడి చేసేవారు. దాదాపు ఏడాది పొడవునా సందర్శకులతో కిటకిటలాడేది. 2019లో సుమారు 39 మిలియన్ల అంతర్జాతీయ పర్యాటకులు విచ్చేశారు. అనంతరం కోవిడ్ రావడం, ప్రయాణాలకు ఆంక్షలు పెరగడంతో పర్యాటకం బోల్తా పడింది. కోవిడ్ అనంతరం ఆంక్షలను తొలగించినా పుంజుకోలేదు. ఇప్పుడు 2024లో 35 మిలియన్లకు చేరడంతో కొత్త ఉత్సాహం వచ్చింది. వచ్చే సంవత్సరం మరింత పెరుగుతుందని ఆశిస్తున్నారు. థాయిలాండ్ కు వచ్చే అంతర్జాతీయ పర్యాటకుల్లో భారతీయులు ఎక్కువ మంది ఉండడం విశేషం. మొదటి స్థానంలో మలేషియా, రెండో స్థానంలో ఇండియా, మూడో స్థానంలో చైనా కొనసాగుతున్నాయి.



పర్యాటకులను ఆకర్షించడానికి థాయిలాండ్ అనేక చర్యలు చేపడుతోంది. వీసా నిబంధనల సడలింపు, స్వలింగ సంపర్కులకు చట్టబద్ధత కల్పించడం వంటి అంశాలు అనుకూలంగా మారాయి. అంతర్జాతీయ రాకపోకలు పెంచడానికి భారత్, చైనాతో పాటు అనేక దేశాల ప్రయాణికులకు ఉచిత వీసాలు అందిస్తోంది. పర్యాటకంగా వచ్చే ఏడాది మరిన్ని లక్ష్యాలను థాయ్ ప్రభుత్వం నిర్దేశించుకుంది. 2025లో సుమారు 39 మిలియన్ల ప్రయాణికులను స్వాగతించాలని భావిస్తోంది. కరోనా పూర్వం ఉన్న స్థితికి రావాలని చర్యలు చేపడుతోంది.

భారతీయ ప్రయాణికులకు థాయ్ ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. వీసా రహిత విధానాన్ని ప్రవేశపెట్టింది. వీసా అవసరం లేకుండానే సుమారు 60 రోజుల పాటు ఆ దేశంలో ఉండే వీలుంటుంది. దీని ద్వారా ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించుకుంది. భారతీయులు 60 రోజుల పాటు వీసా లేకుండా ఆ దేశంలో పర్యటించవచ్చు. దాని కన్నా ఎక్కువ రోజులు థాయిలాండ్ లో ఉండాలనుకునేవారు రాయల్ థాయ్ ఎంబసీ లేదా కాన్సులేట్ ద్వారా వీసాను పొందాలి.

పర్యాటకులు సంఖ్య విపరీతంగా పెరగడానికి థాయిలాండ్ వ్యూహాత్మక విధానాలే కారణమని తెలుస్తోంది. 2024 డిసెంబర్ 7 నాటికే ఆ దేశం తన వార్షిక లక్ష్యాన్నిఅధిగమించి, 35,047,501 మంది సందర్శకులను అనుమతించింది. 93 దేశాల పౌరులకు వీసా మినహాయింపులు, 60 రోజుల పాటు వీసా రహితంగా పర్యటించే అవకాశం, కీలకమైన ఆరు సరిహద్దుల వద్ద టీఎం.16 ఇమ్మిగ్రేషన్ ఫారాలను తొలగించడం వంటి వాటి కారణాలు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాయి.

### వెలుగులోకి నయా స్కామ్.. ఆర్డర్ చేయకుండా ఇంటికి వస్తువు వస్తే ఇక అంతే..!

మీరు ఆన్ లైన్ లో ఎలాంటి ఆర్డర్ చేయకుండానే ఇంటికి పార్సిల్ వచ్చిందా. దానిలో రోల్డ్ గోల్డ్ ఆభరణాలు, గాడ్జెట్లు వంటి చౌక వస్తువులు ఉన్నాయా. అయితే జాగ్రత్తగా ఉండండి. అది స్కామర్లు పంపిన పార్సిల్ కావచ్చు. వాటిని తీసుకోవడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం జరగదు. కానీ మీ పేరును ఉపయోగించి మరో ఖాతాదారుడికి నష్టం కలిగించడానికి స్కామర్లు ప్రయత్నిస్తారు. బ్రషింగ్ స్కామ్ అని పిలిచే ఈ మోసాన్ని అమెజాన్, అలీ ఎక్స్ ప్రెస్ వంటి ఆన్ లైన్ షాపింగ్ సైట్లలో కొందరు స్కామర్లు చేస్తున్నట్టు గుర్తించారు. ఖాతాదారుల నమ్మకాన్ని ఎర చూపి ఈ మోసానికి పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ మార్కెట్ బాగా విస్తరించింది. వివిధ ఇ-కామర్స్ సైట్లలో షాపింగ్ చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. నిత్య జీవితంలో ఉపయోగపడే అనేక వస్తువులు వీటిలో లభిస్తున్నాయి. వందల కొద్దీ ఉండే వస్తువులలో నచ్చిన దాన్ని కొనుగోలు చేయవచ్చు. మనం ఎంచుకున్న వస్తువు ఇంటి గుమ్మం ముగింటకే వచ్చి అందిస్తున్నారు. దీంతో ఇ-కామర్స్ మార్కెట్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. సాధారణంగా ఇ-కామర్స్ సైట్ లో ఒక వస్తువును కొనుగోలు చేయాలనుకున్నప్పుడు దాని మీద వచ్చిన సమీక్ష (రివ్యూ)లను చదువుతాం. మనకన్నా ముందు ఆ వస్తువును కొనుగోలు చేసిన వారు వాటిని రాస్తారు. సమీక్షలో ఆ వస్తువు నాణ్యత, మన్నిక గురించి మంచిగా చెబుతే వెంటనే కొనుగోలు చేస్తాం. ఈ నమ్మకాన్ని స్కామర్లు తమ వ్యాపారానికి పెట్టుబడిగా మలుచుకుంటున్నారు. బ్రషింగ్ స్కామ్ గా పిలిచే ఈ మోసం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిలో భాగంగా స్కామర్లు ఇ-కామర్స్ ప్లాట్ ఫాంలలో నకిలీ ఖాతాలను రూపొందిస్తారు. కొందరి చిరునామా, ఫోన్ నంబర్లు తదితర వాటిని సేకరించి పెట్టుకుంటారు. వాటిని ఉపయోగించి వారి సొంత ఉత్పత్తుల కోసం ఆర్డర్లు చేస్తారు. తమ నాసిరకం ఉత్పత్తులు, నాణ్యత లేని ఎలక్ట్రానిక్ పరికరాలను గతంలో సేకరించిన చిరునామాలకు పంపిస్తారు. నిబంధనల ప్రకారం.. ఇ-కామర్స్ సంస్థ నుంచి ఆయా చిరునామాలకు వస్తువులు డెలివరీ అవుతాయి.

అనంతరం స్కామర్లు తమ అసలు పని మొదలు పెడతారు. డెలివరీ తీసుకున్న వ్యక్తి పేరు మీద సమీక్షలు రాస్తారు. తమ నాసిరకం ఉత్పత్తుల గురించి గొప్పగా ప్రచారం చేస్తారు. ఆ సైట్ వస్తువుల గురించి వెతుకుతున్న కస్టమర్లు ఇలాంటి స్కామర్ల రివ్యూలను చదువుతారు. వాటిలో వస్తువుల నాణ్యత బాగుందని కితాబు ఇవ్వడంతో వాటిని కొనుగోలు చేస్తారు. బ్రషింగ్ స్కామ్ అనే పథం చైనీస్ ఇ-కామర్స్ నుంచి ఉద్భవించింది. దీని ద్వారా స్కామర్లు నకిలీ ఆర్డర్లు చేసి, తమ వస్తువులను మార్కెటింగ్ చేస్తారు. అతి చవకగా దొరికే వాటిని కొందరు వినియోగదారులకు పంపుతారు. అనంతరం వారి పేరును ఉపయోగించి, చ్ఛాలా మందిని మోసం చేస్తారు.

# ఆరోగ్యం



## ప్రతిరోజు చికెన్ తింటున్నారా..
# ఈ రకమైన వ్యాధులు ఖాయం..



ప్రతి రోజు మన ఆహారం లో మాంసం ఉంటె ఇంకేం పండగే అనుకుంటారు. కొందరికి అయితే ముక్క లేనిది ముద్ద దిగదు అన్నది వాస్తవం. అయితే మాంసాహార ప్రియులు ప్రోటీన్ పేరుతో మటన్ కన్నా ఎక్కువ చికెన్ తినడానికి ఇష్టపడుతారు.కానీ వైద్యులు, న్యూటీషన్‌లు చెప్పేది చూస్తే మాత్రం ప్రతి రోజు మాంసం తినాలి అనుకునే వాళ్ళు కాస్త ఆలోచించాలి సుమీ. ప్రతి రోజు కాకుండా వారంలో ఒకసారి చికెన్ తినడం ఉత్తమం అంటున్నారు వైద్యులు అంతేగానీ.. వారంలో ఎక్కువ రోజులు తింటే మాత్రం అనారోగ్యం తప్పదు అంటున్నారు.

ప్రతి రోజు మన ఆహారం లో మాంసం ఉంటె ఇంకేం పండగే అనుకుంటారు. కొందరికి అయితే ముక్క లేనిది ముద్ద దిగదు అన్నది వాస్తవం. అయితే మాంసాహార ప్రియులు ప్రోటీన్ పేరుతో మటన్ కన్నా ఎక్కువ చికెన్ తినడానికి ఇష్టపడుతారు. బ్యాలెన్స్ ఫుడ్ అనేది చాల ముఖ్యం. నాన్ వెజ్ విషయానికి వస్తే రుచిగా ఉంటుంది అని కూరల రూపంలో, ఫ్రై రూపంలో కడుపు నిండా తింటాం. కొందరికి మూడుపూటలు తిన్నా బోర్ కొట్టదు. కానీ వైట్ మీట్‌గా పేరు గాంచిన చికెన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి అంటున్నారు డాక్టర్లు. మనిషికి శాకాహారం తో పాటు మమసాహారం కూడా చాల ముఖ్యం ఎందుకంటే ఈ రెండు మానవ శరీరానికి కావాల్సిన విటమిన్లు, ప్రోటీన్స్, మూలకాలు, ఫైబర్, పొటాషియం, కాల్షియం లతో పాటు అనేక పోషకాలను బాడీకి అందిస్తాయి.

కానీ వైద్యులు, న్యూటీషన్‌లు చెప్పేది చూస్తే మాత్రం ప్రతి రోజు మాంసం తినాలి అనుకునే వాళ్ళు కాస్త ఆలోచించాలి సుమీ. ప్రతి రోజు కాకుండా వారంలో ఒకసారి చికెన్ తినడం ఉత్తమం అంటున్నారు వైద్యులు అంతేగానీ.. వారంలో ఎక్కువ రోజులు తింటే మాత్రం అనారోగ్యం తప్పదు అంటున్నారు. ఆరోగ్యాంగా ఉండాలి అనుకుంటే మంచి ఆహారం, ఆరోగ్యమైన అలవాట్లు కూడా ఏంతో అవసరం ఎలాంటి పదార్దాలు తినాలి తింటే ఎంత తినాలి ఒక పదార్థం ఒక వారం లో ఎన్ని సార్లు తినాలి ఇలాంటి విషయాలు తెలుసుకోవడం చాల ముఖ్యం.కూరగాయల్లో కూడా వారం లో ఎన్ని సార్లు ఏది తినాలో ఉన్నట్టు మాంసాహారం లో కూడా అంతే మరి ముక్యంగా ప్రతి రోజు చికెన్ తినడం వల్ల శరీరం లో బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంది తాజాగా శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనం లో చికెన్ ను రోజు తినడం వల్ల చెడు కొవ్వు బాడీలో ఎక్కువ అయ్యి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ఛాన్స్ ఎక్కువ ఉందంట దీనితో పాటు శరీర బరువు కూడా అమాంతం పెరుగుతుందట. చికెన్ ను బిర్యానీ, చికెన్ ఫ్రై, బట్టర్ చికెన్ లాంటి వంటకాల్లో ఉపయోగించే మసాలాలు బరువు పెరగడంలో దోహదపడుతాయి.

ఇవే కాకుండా అతి చికెన్ వల్ల మూత్ర నాలాల సమస్యలు, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ఛాన్స్ ఉంది. ఒక సర్వే ప్రకారం చికెన్‌లో ఈకోలీ అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది మూత్రనాళాల సమస్యలకు కారణం అవుతుంది.మరి మితంగా చికెన్ తింటే ఇన్ని సమస్యలు రావు కదా అన్నది వైద్యుల మాట.

కోళ్ల పెంపకంలో వాటికి యాంటీబయాటిక్స్ ఇస్తారు. దాదాపు ప్రతి కోడికి యాంటీబయాటిక్స్ ఇవ్వడం ఖాయం మార్కెట్‌కు అనుకూలంగా సరైన సమయంలో డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి చేసే క్రమంలో ఇలాంటివి ఇస్తారు. కాబట్టి మన శరీరం లో కూడా యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్ ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు వైద్యులు. ఇప్పటికైనా వారంలో ఒకటి లేదా రెండు సార్లు లిమిట్‌గా చికెన్ తింటూ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## అందమైన విశాఖలో ఆందోళన..!
## ఊపిరాడకుండా చేస్తున్న వాయువు..
# అత్యంత నాసిరకంగా గాలి నాణ్యత

ఈ తరహా కాలుష్యం వల్ల ముఖ్యంగా ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్, చర్మ వ్యాధులు వస్తుంటాయని డాక్టర్లు హెచ్చరిస్తుంటారు. సాధారణంగా ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తిగా, అదే ఏ క్యు ఐ 101 నుంచి 200 అయితే మోడరేట్‌గా, అంతకు మించి 201 నుంచి 300 అయితే పూర్‌గా, ఇక 301 నుంచి 400 వరకు అయితే వెరీ ప్యూర్‌గా, మరీ 401 నుంచి 500 అయితే తీవ్ర ఆందోళనకర పరిస్థితిగా పేర్కొంటారు. అలాంటిది విశాఖలో గాలి నాణ్యత సూచీ ఆంధ్రప్రదేశ్, నవంబర్15బీ విశాఖ.. దేశంలో.. ఆమాటకొస్తే ప్రపంచం లోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న నగరాలలో ఒకటి.



దేశం లో అత్యంత వేగంగా ఎదుగుతున్న 9 వ నగరం కాగా ప్రపంచం లో 50 వ నగరంగా గుర్తింపు పొందింది. అదే సమయంలో అంతకుమించి అత్యంత కాలుష్య నగరంగా నూ గుర్తింపు పొందుతుండడం ఇప్పుడు విషాదాన్ని కలిగిస్తోంది. అసలే వైజాగ్ పోర్ట్ తో పాటు నగరం లో ఫార్మా కంపెనీలు, ఇతర పరిశ్రమల పొల్యూషన్ కు తోడు తాజాగా దీపావళి రోజున విశాఖ ను కాలుష్యం కమ్మేసింది. రంగురంగుల బాణసంచా వెలుగుల వెనుక భయానక నిజాలు ప్రస్తుతం అందరినీ కలవరపెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

విశాఖ దేశంలోని మహా నగరాలలో ఒకటి. ఈ విషయంలో రెండవ మాటకు తావు లేదు. ఆసియా ఖండంలోనే శరవేగంగా అభివృద్ధి చెందే సిటీగా విశాఖకు పేరు ఉంది. ఒకవైపు కాస్మోపాలిటన్ కల్చర్, మరొకవైపు అద్భుతమైన సముద్ర తీరం, దట్టమైన తూర్పు కనుమల పర్వత శ్రేణులు, దట్టమైన అటవీ ప్రాంతాలతో దేశంలో టాప్ టెన్ సిటీలలో విశాఖ ఒకటిగా ముందుకు వెళ్తోంది. ఇది ఎంతటి ఆనందం కలిగించే అంశమో అంతే విషాదాన్ని కలిగించే అంశాలు కూడా అంతే స్థాయిలో ఉన్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని ఎంత పేరు గడించిందో అంతే స్థాయిలో అత్యంత కాలుష్య నగరాలలో కూడా దేశం లో టాప్ టెన్ లో విశాఖ ఉండడం ఇప్పుడు కలవర పెడుతోంది. ముందే విశాఖ పోర్ట్ వల్ల వచ్చే కాలుష్యానికి, ఫార్మా, ఆటోనగర్, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం ఒకవైపు, మరొకవైపు నగరం బౌల్ షేప్ లో ఉండడం, చుట్టూ కొండలు ఉండడం తో కాలుష్యం బయటకు వెళ్ళకుండా నగరాన్నే చుట్టుముట్టి ఇక్కడే ఉండిపోవడం వల్ల దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

ఈ ఏడాది గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలో%ా

ఇలా అసలే కాలుష్య కోరల్లో ఉండే విశాఖ లో దీపావళి టపాసుల ప్రభావంతో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయికి వెళ్ళింది. ఈ ఏక్యూఐ ఏకంగా 308 కు చేరింది. దీపావళి రోజు దేశవ్యాప్తంగా 245 నగరాలు, పట్టణాల్లోని గాలి నాణ్యతను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి- సీపీసీబీ అనలైజ్ చేస్తే దిమ్మ తిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం రాత్రి 10.30 గంటల వరకు సగటును పరిగణలోకి తీసుకుంటే దేశం లో మొత్తం 53 నగరాలు, పట్టణాలలో గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో ఉండడం, .ఆ జాబితాలో విశాఖపట్నం కూడా ఉండటం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఎనిమిది నగరాలు, పట్టణాల్లో శాంపిల్స్ ను సేకరించగా అత్యధికంగా చిత్తూరు 348 పాయింట్లతో ఉండగా ఆ తర్వాత విశాఖ లో ఏక్యూఐ ఏకంగా 308గా నమోదైంది.గత ఏడాది దీపావళి కు ఏ క్యూ ఐ 233 మాత్రమే..

ఎయిర్ క్వాలిటీ ని నిర్ధారించే పార్టికలేట్ మ్యాటర్ .. పీఎం 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం గల కణాలు ను కాలుష్యానికి ముఖ్య కారకాలుగా సీపీసీబీ గుర్తిస్తుంది. గతేడాది ఇదే సమయానికి నగరంలో ఈ గాలి నాణ్యత 233గా నమోదు కాగా ఇప్పుడు అది 308 కి చేరడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన మానిటరింగ్ స్టేషన్ నుంచి సేకరించిన శాంపిల్స్ ప్రకారం గణాంకాలును ఒకసారి చూస్తే నగరంలో అనేక కీలక ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ చాలా పూర్ లెవల్ ఉంది. ముఖ్యంగా వన్ టౌన్, ఎన్ ఎ డీ, గాజువాక, పోర్ట్ రోడ్, సిరిపురం జంక్షన్ లాంటి ఏరియాల్లో మరింత ఎక్కువగా దీని ప్రభావం ఉండడం మరింత ఆందోళన కలిగించే అంశం.

ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ 51 నుంచి 100 వరకు ఉంటేనే సంతృప్తిగా ఉన్నట్టు ముఖ్యంగా సోమవారం రాత్రి ఏడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు బాణసంచా మోతతో విశాఖ నగరం దద్దరిల్లింది. ఒకపక్క వాయు కాలుష్యం, మరోపక్క శబ్ద కాలుష్యంతో విశాఖ వాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. సాధారణంగా పార్టికులెట్ మేటర్ %--% పీఎం 10, పీఎం 2.5 కారకాలు ఎక్కువగా నమోదు కావడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నది విశ్లేషణ. ఈ తరహా కాలుష్యం వల్ల ముఖ్యంగా ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్, చర్మ వ్యాధులు వస్తుంటాయని డాక్టర్లు హెచ్చరిస్తుంటారు. సాధారణంగా ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తిగా, అదే ఏ క్యు ఐ 101 నుంచి 200 అయితే మోడరేట్‌గా, అంతకు మించి 201 నుంచి 300 అయితే పూర్‌గా, ఇక 301 నుంచి 400 వరకు అయితే వెరీ ప్యూర్‌గా, మరీ 401 నుంచి 500 అయితే తీవ్ర ఆందోళనకర పరిస్థితిగా పేర్కొంటారు. అలాంటిది విశాఖలో గాలి నాణ్యత సూచీ 348గా నమోదు కావడంతో అత్యంత పూర్ కేటగిరీ లో నాసిరకంగా ఉండడం వల్ల ఊపిరిపీల్చుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతాయన్నది విశ్లేషణ. తద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కూడా ఉన్నాయన్నది వైద్యుల హెచ్చరిక.

## వెనక్కి వాకింగ్ చేయడం వల్ల ఎన్ని ప్రయోజనాలో.. తెలిస్తే నిజంగానే షాక్ అవుతారు!



సాధారణంగా ఉదయం ఎవరికి ఉన్న సమయంలో వారు ఎక్సర్ సైజులు, వాకింగ్, జాగింగ్ వంటివి చేస్తూంటారు. ప్రతి రోజూ కనీసం 20 నిమిషాలైన వ్యాయామాలు చేయాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం వాకింగ్ చేయడం వల్ల ఎన్నో దీర్ఘకాలికి అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అంతే కాకుండా ఆరోగ్యంగా కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని గురించి ఇప్పటికే మనం తెలుసుకున్నాం. అయితే కేవలం ముందుకే కాదు.. వెనక్కి వాకింగ్ చేయడం వల్ల కూడా చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయన్న సంగతి మీకు తెలుసా. సాధారణంగా కొందరు వాకింగ్ చేసేటప్పుడు వెనక్కి నడుస్తూ ఉంటారు. అది చూసిన చాలా మంది నవ్వుకుంటూ ఉంటారు. వెనక్కి నడవడం వల్ల కూడా ఆరోగ్య పరంగా పలు లాభాలు ఉన్నాయని నిపుణు అంటున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొవ్వు కరుగుతుంది:**
సాధారణంగా ముందుకు వాకింగ్ చేస్తే కొవ్వు కరిగి.. బరువు తగ్గుతారు. అయితే వెనక్కి వాకింగ్ చేయడం వల్ల 40 శాతం ఎక్కువగా శక్తి ఖర్చు అవుతుంది. దీంతో కొవ్వు త్వరగా కరిగేందుకు అవకాశాలు ఉన్నాయి.

**కాళ్ల కండరాలు దృఢంగా ఉంటాయి:**
వెనక్కి నడవడం వల్ల కాళ్ల కండరాలు అనేది దృఢంగా మారతాయి. కాలి పిక్కలు, మడమల వద్ద కండరాలు పటుత్వం పెరగాలంటే వెనక్కి నడవడం చాలా మంచిది.

**ఫాస్ట్ గా బరువు తగ్గేందుకు ఛాన్స్:**
సాధారణంగా వెనక్కి నడవడం వల్ల కేలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. దీని వల్ల బాడీలో కొవ్వు ఫాస్ట్ గా కరుగుతుంది. దీంతో ఫలితాలు అనేవి త్వరితగతిన ఉంటాయి.

**నిద్రలేమి సమస్య తగ్గుతుంది:**
రివర్స్ లో వెనక్కి వాకింగ్ చేయడం వల్ల నిద్ర లేమి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో నిద్ర నాణ్యత పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. అదే విధంగా వెనక్కి నడవడం వల్ల ప్రతి ఒక్కరినీ కంఫర్ట్ జోన్ లోకి తీసుకెళ్తుంది.

**మోకాలి నొప్పులు మాయం:**
ఓ అధ్యయనం ప్రకారం.. వెనక్కి వాకింగ్ చేయడం వల్ల మోకాలి నొప్పులు తగ్గుతాయని పేర్కొంది. వెనక్కి పరిగెత్తడం లేదా వాకింగ్ చేయడం వల్ల కార్డియోస్పిరేటరీ బలంగా మారుతుందని పేర్కొన్నారు.

**ఏకాగ్రత పెరుగుతుంది:**
వెనక్కి నడవడం వల్ల ఉత్సాహంగా ఉంటుంది. రోజూ చేసే వాకింగ్ కంటే ఇది కాస్త భిన్నంగా ఉంటుంది. కాబట్టి ఇంకా ఇంకా నడవాలనే ఇంట్రెస్ట్ పెరుగుతుంది. దీంతో ఇతర వాటిపై కూడా దృష్టి పెట్టేలా బ్రెయిన్ మారుతుంది.

## నల్ల నువ్వులతో దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ..ఇంకా ఇవీ బెనిఫిట్లు !

నువ్వులు రెండు రకాలు.. తెల్ల నువ్వులు.. నల్ల నువ్వులు ఉంటాయి. నువ్వులతో పలు రకాల వంటకాలు తయారు చేయొచ్చు. వీటిల్లో నల్ల నువ్వుల్లో కాల్షియం, ఫైబర్, ఐరన్, ఫాస్ఫరస్ వంటి పౌష్టిక పదార్థాలు ఉంటాయి. నల్లనువ్వులు వాడటంతో జీర్ణక్రియ మెరుగవుతుంది. జుట్టుకు, చర్మానికి ప్రయోజనం లభిస్తుంది. నల్ల నువ్వులతో ఒనగూడే బెనిఫిట్ల గురించి తెలుసుకుందామా..!నల్ల నువ్వుల్లో పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు తగినంత పరిణామంలో ఉంటాయి. నల్లనువ్వులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయకారిగా ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధ వ్యాధుల ముప్పు నివారించొచ్చు. మనుష్యుల్లో రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సాయ పడతాయి. వీటిల్లోని కాల్షియం, కాపర్, మాంగనీస్, ఐరన్, బీ6 విటమిన్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు రోగ నిరోధక శక్తిని పెంచడంలో సాయపడటంతోపాటు రోగాల బారిన పడకుండా కాపాడతాయి.రోజువారీ ఆహారంలో నల్ల నువ్వుల్ని చేర్చుకోవడంతో దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు తగ్గించుకోవచ్చు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులను తగ్గించే లక్షణాలు కలిగి ఉంటాయి. నువ్వుల్లోని పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు తగినంత పరిణామంలో ఉండటంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో కీలకంగా ఉంటాయి.

# వయసు పెరిగినా యంగ్ గా ఉండాలా.. అయితే ఈ టిప్స్ మీకోసమే!

కొల్లాజెన్ శరీరానికి అత్యంత అవసరమైన ప్రోటీన్స్ లో ఇది కూడా ఒకటి. కొల్లాజెన్ చర్మాన్ని అందంగా మార్చడంలో సమాయం చేస్తుంది. అంతే కాకుండా ఎముకలు బలంగా, దృఢంగా ఉండేలా హెల్ప్ చేస్తుంది. వయసు పెరిగినా యంగ్ లుక్ లో కనిపించాలంటే కొల్లాజెన్ అత్యవసరం. మీరు చాలా మందిని చూసే ఉంటారు. కొంత మందికి వయసు ఎక్కువగా ఉన్నా యంగ్ లుకింగ్ లో ఉంటారు. అలాగే ఇంకొంత మంది చిన్న వయసులోనే ముసలి వారిలా ఉంటారు. దీనికి కారణం కొల్లాజెన్. కేవలం చర్మాన్ని మెరిపించడమే కాకుండా..

కొల్లాజెన్ శరీరానికి అత్యంత అవసరమైన ప్రోటీన్స్ లో ఇది కూడా ఒకటి. కొల్లాజెన్ చర్మాన్ని అందంగా మార్చడంలో సమాయం చేస్తుంది. అంతే కాకుండా ఎముకలు బలంగా, దృఢంగా ఉండేలా హెల్ప్ చేస్తుంది. వయసు పెరిగినా యంగ్ లుక్ లో కనిపించాలంటే కొల్లాజెన్ అత్యవసరం. మీరు చాలా మందిని చూసే ఉంటారు. కొంత మందికి వయసు ఎక్కువగా ఉన్నా యంగ్ లుకింగ్ లో ఉంటారు. అలాగే ఇంకొంత మంది చిన్న వయసులోనే ముసలి వారిలా ఉంటారు. దీనికి కారణం కొల్లాజెన్. కేవలం చర్మాన్ని మెరిపించడమే కాకుండా బరువు తగ్గించడంలో, మెదడుని యాక్టీవ్ చేయడంలో కొల్లాజెన్ బాగా సహాయ పడుతుంది.

**సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి:**
అంతే కాకుండా కొల్లాజెన్ ను శరీరంలో సహజంగా పెంచుకోవచ్చు. సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలి. సమతుల్యమైన ఆహారం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే ఉదయం వ్యాయామం, యోగా, వాకింగ్ వంటివి చేయడం ద్వారా కూడా కొల్లాజెన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది.



అంతే కాకుండా నాణ్యమైన నిద్రకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడం వల్ల కూడా కొల్లాజెన్ ఉత్పత్తి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. మంచి బ్రైట్ స్కిన్ సాధించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో విటమిన్ సి, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి బూస్టింగ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల కూడా కొల్లాజెన్ ఉత్పత్తి అనేది పెరుగుతుంది.

**సూర్యరశ్మి నుంచి దూరంగా ఉండండి:**
సూర్య కిరణాల వల్ల శరీరంలోని ఫైబర్ అనేది విచ్ఛిన్నం అవుతుంది. ఇది అకాల వృద్ధాప్యానికి దారి తీస్తుంది. కాబట్టి సూర్య రశ్మి నుండి మీ చర్మాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ప్రతి రోజూ సన్ స్క్రీన్ ను అప్లై చేయడం వల్ల కొల్లాజెన్ ను రక్షించుకోవడంలో, కొల్లాజెన్ తగ్గకుండా చూసు కోవచ్చు. అదే విధంగా నీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరాం, చర్మం హైడ్రేట్ గా ఉంటాయి. నీరు ఎక్కువగా తీసుకున్నా కొల్లాజెన్ ఉత్పత్తి అనేది పెరుగుతుంది. ఇంకా కొల్లాజెన్ తో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**జుట్టు బలంగా ఉంటుంది:**
జుట్టును అందంగా మార్చడంలో కూడా కొల్లాజెన్ బాగా సహాయ పడుతుంది. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ మెలనిన్ ఉత్పత్తి అనేది తగ్గిపోతుంది. అందుకే ఒక లాంటి ఏజ్ వచ్చేసరికి జుట్టు నెరిసి పోతుంది. తెల్లగా లేదా బూడిద రంగులోకి మారుతుంది. అంతే కాకుండా జంక్ ఫుడ్ లాంటివి తీసుకున్నా కూడా జుట్టు కలర్ అనేది మారి పోతుంది. అదే కొల్లాజెన్ ఉన్న ఆహారం తీసుకుంటే జుట్టు కలర్ మారకుండా.. నల్లగా, అందంగా ఉంటుంది.

**బరువు తగ్గానికి కూడా హెల్ప్ చేస్తుంది:**
బరువును తగ్గించడంలో కూడా కొల్లాజెన్ ఉపయోగ పడుతుంది. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థను పెంచడానికి సహాయ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఊబకాయం వంటి సమస్యలు ఎదరవ్వవు.

**చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.**
చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కొల్లాజెన్ ప్రముఖ పాత్ర వహిస్తుంది. చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, వృద్ధాప్యాన్ని తగ్గించడంలో, ముడతలు పడకుండా, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు రాకుండా చూడటంలో కొల్లాజెన్ బాగా పని చేస్తుంది.

# మధుమేహం తగ్గదనే అపోహపై తాజా అప్‌డేట్ ఇదే!

“డయాబెటిక్ రివర్సల్” ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువగా వినిపిస్తున్న చికిత్సా పద్ధతి. “ వినటానికి బానే ఉంది.. కానీ ఒక సారి మధుమేహం వచ్చిన తర్వాత అది తగ్గుతుందా? ఇన్సులిన్‌ను వాడే వారు డోసేజ్ తగ్గించుకొనే అవకాశముందా?- ఇలాంటి ప్రశ్నలెన్నో తలెత్తుతూ ఉంటాయి. వీటికి సమాధానం చెబుతున్నారు డాక్టర్ సౌజన్య.

మధుమేహం తగ్గుతుందా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు- అసలు మధుమేహ సమస్య ఎందుకు వస్తుందో తెలుసుకోవాలి. మన శరీరంలో ఇన్సులిన్ అసలు ఉత్పత్తి కాకపోయినా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిపోకపోయినా- మధుమేహం వస్తుంది. మధుమేహం ఒక సారి వచ్చిన తర్వాత దానిని నియంత్రణలో ఉంచటానికి మందులు లేదా ఇన్సులిన్‌ను వాడుతూ ఉంటారు. చక్కెర విలువలు తెలుసుకోవటానికి పరీక్ష చేసుకుంటూ లేదా చేయించుకుంటూ ఉంటారు. గత కొన్నేళ్లుగా ఈ పద్ధతిని అనేక మంది పాటిస్తున్నారు. ఒకే రకమైన మందును ఏళ్ల తరబడి వాడేవారు కూడా అనేక మంది. దీనితో మధుమేహం తగ్గదనే అపోహ చాలా మందిలో ఉంది. అయితే ఈ మధ్యకాలంలో మధుమేహంపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. గ్లూకోజ్ విలువలను పరీక్షించటానికి అనేక ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కారణాల వల్ల మధుమేహంపై మనకు ఉన్న దృష్టి కోణం మారింది. దీని ఫలితమే ‘డయాబెటిక్ రివర్సల్’ చికిత్సా విధానం. దీని ద్వారా తాజాగా మధుమేహం వచ్చిన వారికి పూర్తిగా నయమయ్యే అవకాశముంటుంది. చాలా కాలంగా మధుమేహ చికిత్స తీసుకుంటున్నవారు మందుల డోసును తగ్గించుకొనే అవకాశం కలుగుతుంది.

**అందుబాటులో..**
మన శరీరంలో చక్కెర విలువలను తెలుసుకోవటానికి గ్లూకో మీటర్స్‌ను ఉపయోగిస్తారు. ఇవి మన శరీరంలో చక్కెర విలువలు ఎలా ఉన్నాయో తెలియజేస్తాయి. అయితే వీటికి కొన్ని పరిమితులు ఉన్నాయి. వీటిని అధిగమించటానికి ఈ మధ్యకాలంలో కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటరింగ్ సిస్టమ్స్ (సీజీఎంఎస)లు అందుబాటులోకి వచ్చాయి. ఈ వ్యవస్థలో ఒక గ్లూకోజ్ మానిటర్ ఉంటుంది. దీనిని సీజీఎం వ్యవస్థకు అనుసంధానిస్తారు. ఈ మానిటర్ ద్వారా వ్యవస్థకు మన శరీరంలో వస్తున్న గ్లూకోజ్ మార్పులు తెలుస్తూ ఉంటాయి. అంటే ఏ ఆహారం తింటే గ్లూకోజ్ విలువలు పెరుగుతున్నాయో.. ఏ సమయంలో గ్లూకోజ్ విలువలు పెరుగుతున్నాయో వంటి రకరకాల విషయాలు తెలుస్తాయి. ఒకప్పుడు ఈ మానిటర్స్ ఖరీదు ఎక్కువగా ఉండేది. ఈ మధ్య కాలంలో వీటి ఖరీదు బాగా తగ్గింది. సీజీఎంఎసల అందిన సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత- శరీర పనితీరు ఆధారంగా మందులను సూచించగలుగుతున్నారు. తాజాగా మధుమేహం నియంత్రణకు జీఎల్‌పీ1, ఎస్‌జీఎల్‌టీ మాలిక్యుల్స్ (ఇవి మూల మందులు. మార్కెట్‌లో వేర్వేరు పేర్లతో అందుబాటులో ఉన్నాయి) మార్కెట్‌లోకి వచ్చాయి. ఈ మందుల వల్ల మధుమేహాన్ని నియంత్రించే పద్ధతే మారిపోయింది.

**రకరకాలుగా..**
మన శరీరంలోని క్లోమం (పేంకిరియాస)లో బీటా సెల్స్ ఉంటాయి. ఇప్పటి దాకా మధుమేహం కోసే వాడే మందులు- ఈ క్లోమములో ఉండే బీటా సెల్స్‌పై పనిచేస్తూ ఉంటాయి. దీని వల్ల రకరకాల దుష్పరిణామాలు ఏర్పడుతూ ఉంటాయి. అయితే కొత్త తరం జీఎసఎల్‌పీ1 మాలిక్యుల్స్ ఆకలిని తగ్గిస్తాయి. సాధారణంగా చాలా మంది ఆహారం ఎక్కువ తింటే ఆరోగ్యంగా ఉన్నామనుకుంటారు. ఆకలి వేసినా లేకపోయినా ఆహారాన్ని తింటూ ఉంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆకలి చాలా మందికి ఒక అలవాటు! దీనిని నియంత్రించగలిగితే కణాలు విడుదల చేసే శక్తి నియంత్రణ కూడా జరుగుతుంది. గ్లూకోజ్ విలువలు కూడా తగ్గుతాయి. జీఎసఎల్‌పీ1 మాలిక్యూల్ ఆకలిని తగ్గిస్తే- దీని వల్ల ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది.

**అసలు సమస్య ఇదే..**
జన్యు కారణాల వల్ల వచ్చే మధుమేహాన్ని పక్కనపెడితే- ఈ మధ్యకాలంలో ఎక్కువ మందికి జీవన శైలి, ఆహారపు అలవాట్లు వల్లే మధుమేహం వస్తోంది. ఇది అన్ని వయస్సుల వారిలోను కనిపించటం ఒక ప్రమాదకరమైన సంకేతం. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఉదాహరణకు - చాలా కాలంగా కొందరు రోజుకు మూడు సార్లు ఆహారం తినాలని నమ్ముతారు. దీని ద్వారా ఆరోగ్యంగా ఉంటామనుకుంటారు. మన శరీరానికి తగిన శక్తిని ఇవ్వటానికి ఇది ఒక మార్గం. అయితే మన శరీరానికి అవసరమైన శక్తి- మనం చేసే శారీరక శ్రమపై కూడా ఆధారపడి ఉంటుంది. తక్కువ శారీరక శ్రమ చేసేవారు ఎక్కువ ఆహారాన్ని తింటే ప్రతికూల ఫలితాలు వస్తాయి. అదనంగా చేరిన గ్లూకోజ్ కాలేయంలోను, పొట్టలోను కొవ్వు రూపంలో పేరుకుపోతుంది. ఇలా అదనంగా పేరుకుపోవటాన్ని గ్లూకోటాక్సిటీ అంటారు. గ్లూకోజ్ అదనంగా పేరుకుపోవటం గమనించిన కణాలు- తమకు అంత శక్తి అవసరం లేదని క్లోమానికి సంకేతాలు ఇస్తాయి. తగినంత ఇన్సులిన్‌ను తీసుకోవు. ఇన్సులిన్‌ను తీసుకోకపోవటం వల్ల రక్తంలో గ్లూకోజ్ విలువలు పెరిగిపోతాయి. ఈ గ్లూకోజ్ విలువల నియంత్రణ కోసం శరీరంలోని వివిధ అవయాలు ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలో అవి కూడా దెబ్బతింటాయి. ఇదంతా ఒక క్రమపద్ధతిలో జరుగుతుంది.

**ఏం చేయాలి?**
అవసరమైన దాన్ని కన్నా ఎక్కువ ఆహారం తినకూడదు. అవసరమైన దాని కన్నా ఎక్కువ




ప్రోటీన్‌ను తీసుకోకూడదు. ఏ ఆహారం తింటే గ్లూకోజ్ విలువలు పెరుగుతాయో గమనించాలి. చాలా మంది కార్బోహైడ్రేట్స్‌ను పూర్తిగా మానేస్తే మధుమేహ సమస్య తగ్గిపోతుందనే అపోహలో ఉంటారు. ఇది నిజం కాదు. కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారాన్ని పూర్తిగా మానేస్తే- ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల సంతులిత ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. అంతే కాకుండా- కొన్ని ఆహార పదార్థాలను ఘన స్థితిలోనే తినాలి. ఉదాహరణకు చాలా మంది మధుమేహ రోగులు- రాగి జావ తినటం వల్ల ప్రయోజనం ఉందనుకుంటారు. కానీ రాగి ముద్ద తిన్నప్పుడు కలిగే ప్రయోజనం రాగి జావ తాగితే రాదు. ఇదే విధంగా పళ్లను తిన్నప్పుడు కలిగే ప్రయోజనం పళ్ల రసం తాగినప్పుడు రాదు. ఈ అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తే మధుమేహానికి రివర్స్ గేర్ వేయటం సాధ్యమే! డయాబిటిస్ రివర్సల్ చికిత్సలో మూడు ప్రధానమైన అంశాలుంటాయి. మొదటిది గ్లూకోజ్ విలువలను ప్రతి క్షణం కనిపెట్టడం. దాని ద్వారా ఎలాంటి ఆహారం తింటే, ఎలాంటి పరిస్థితుల్లో గ్లూకోజ్ విలువలు పెరుగుతున్నాయి అనే విషయాన్ని విశ్లేషించటం. ఈ విశ్లేషణ ఆధారంగా నిర్ధిష్టమైన ఆహారాన్ని సూచించటం. మధుమేహం ఏ స్థాయిలో ఉందనే విషయాన్ని విశ్లేషించి- కొత్త రకం మందులు ఇవ్వటం. వీటి ద్వారా గ్లూకోజ్ నియంత్రణతో పాటుగా ఆకలిని తగ్గించటం.. శరీర అవయవాలపై ఒత్తిడి లేకుండా చేయటం.

ది క్రైమ్ న్యూస్ Crime News
తెలుగు దినపత్రిక



cinema
NEWS

# పదేళ్ల తర్వాత భలే మంచి 'జి2' ఛాన్స్




సోషల్ మీడియా, సినిమా సెలబ్రిటీలను బాగా ఫాలో అయ్యేవాళ్ళకు పరిచయం అక్కర్లేని పేరు వామికా గబ్బి. ఇటీవలే వరుణ్ ధావన్ బేబీ జాన్ లో సెకండ్ హీరోయిన్ గా తళుక్కున మెరిసింది తనే. ఇటీవలే ఇన్స్ టా రీల్ ఒకటి తెగ వైరల్ కావడం అందరి దృష్టిలో పడింది. తాజాగా అడివి శేష్ గూఢచారి 2లో తనని కథానాయిక ఎంచుకోవడం తెలివైన ఛాయసని చెప్పొచ్చు. స్పై థ్రిల్లర్ అయినప్పటికీ శేష్ కథల్లో అమ్మాయిలకు పెర్ఫార్మన్స్ పరంగా తగిన ప్రాధాన్యం ఉంటుంది. అందులోనూ అతనికి ఇష్టమైన ఫ్రాంచైజ్ కాబట్టి కంటెంట్ ఓ రేంజ్ లో ఉంటుంది. పైన హెడ్డింగ్ లో పదేళ్ల పాయింట్ ఏంటో చూద్దాం. వామికా గబ్బికి ఇది టాలీవుడ్ డెబ్యూ కాదు. 2015లో సుధీర్ బాబు భలే మంచి రోజుతో తెలుగు తెరంగేట్రం చేసింది. బొమ్మ భారీగా కాదు కానీ బాగానే ఆడినా తర్వాత మళ్ళీ కనిపించలేదు. హిందీ, పంజాబీకి అంకితమైపోయింది. మధ్యలో తమిళ డెబ్యూ కూడా అయిపోగొట్టింది. గ్రహాన్, మాయి, జూబ్లీ లాంటి వెబ్ సిరీస్ లు మంచి పేరు తీసుకొచ్చాయి. కొన్ని మ్యూజిక్ వీడియోలు ఛార్ట్ బస్టర్ అయ్యాయి. ఇప్పుడు సరిగ్గా పదేళ్ల తర్వాత 2025లో తిరిగి తెలుగు నుంచి ఒక ఆఫర్ రావడమంటే విశేషమే. అది కూడా అడివి శేష్ సరసన అంటే మాములు బ్రేక్ కాదు. ఇవాళ అధికారికంగా ఈ న్యూస్ ప్రకటించారు. జి2గా వ్యవహరిస్తున్న గూఢచారి 2ని ప్యాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయబోతున్నాడు. దీంతోపాటు డెకాయిట్ ని సమాంతరంగా చేస్తున్న అడవి శేష్ ముందు ఏది రిలీజవుతుందో చెప్పడం లేదు కానీ మృణాల్ ఠాకూర్ జంటగా చేస్తున్న డెకాయిట్ కే ఎక్కువ ఛాన్స్ ఉంది. హిట్ 2 ది సెకండ్ కేస్ తర్వాత గ్యాప్ వచ్చినా సరే క్వాలిటీ కోసం తపిస్తున్న అడివి శేష్ సినిమాలు వేగంగా చేసేందుకు తొందరపడటం లేదు. ఇప్పటిదాకా తన కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో జి2 రూపొందుతోంది. వామికా గబ్బికి లక్కీ ఛాన్స్ అన్నది దీనికే. సినిమా హిట్టయ్యిందా ఇక్కడ తిరిగి అవకాశాలు పుంజుకుంటాయి.

# మనకి గేమ్ ఛేంజర్ ఉంది తాతయ్య

## - దిల్ రాజుకి మనవడి కాల్



ఒకప్పుడు టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్లలో ఒకడిగా ఉండేవాడు దిల్ రాజు. ప్రతి సినిమాతో హిట్టు కొట్టడం ఎవరికీ సాధ్యం కాదు కానీ.. రాజు ఉన్నంతలో మంచి సక్సెస్ రేట్‌తో సాగిపోయేవాడు. ఒక సినిమా తేడా కొట్టినా ఇంకో చిత్రంతో హిట్టు కొట్టేవాడు. ఆయన ప్రొడ్యూస్ చేసిన సినిమా అయినా, డిస్ట్రిబ్యూట్ చేసిన చిత్రమైనా ప్రేక్షకులకు ఒక గురి ఉండేది. అందుకే టాలీవుడ్లో రాజును జడ్జిమెంట్ కింగ్ అని పిలిచేవారు. కానీ గత కొన్నేళ్లలో ఆయన ఇమేజ్ డ్యామేజ్ అయింది. రౌడీ బాయ్స్, ఎఫ్-3, థాంక్యూ, వారిసు, శాకుంతలం, ఫ్యామిలీ స్టార్.. ఇలా వరుసగా ఆయన్నుంచి నిరాశాజనకమైన చిత్రాలు వచ్చాయి. ముఖ్యంగా థాంక్యూ, శాకుంతలం, ఫ్యామిలీ స్టార్.. దిల్ రాజు జడ్జిమెంట్‌ను ప్రశ్నార్థకం చేశాయి. వీటిలో 'ఫ్యామిలీ స్టార్' సినిమా ఫలితం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టినట్లు, అంతర్మథనంలోకి నెట్టినట్లు దిల్ రాజు తెలిపాడు. "ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ చూసి చాలా డిజప్పాయింట్ అయ్యాను. అప్పుడు ఏడేళ్ల నా మనవడు ఫోన్ చేసి డిజప్పాయింట్ అవ్వకు, నీ చేతిలో గేమ్ చేంజర్ ఉంది, దాంతో కొడతావ్ అన్నాడు. అది నాకు చాలా ఎమోషనల్‌గా అనిపించింది. అప్పుడే నేను ఒక ఛేంజ్ తీసుకున్నాను. ఎలా ఇన్‌స్పైర్ కావాలి, ఎక్కడ పట్టుకోవాలని అనే ఆలోచన మొదలైంది. సన్నిహితులు, శ్రేయోభిలాషులతో మాట్లాడే క్రమంలో అనుకున్న విధంగా సినిమాలు తీయలేకపోతున్నామయని అన్నారు.

నాలో భయం మొదలైంది. స్టోరీ జడ్జ్‌మెంట్ పోయిందా? మళ్లీ కాంబినేషన్‌లకే వెళ్లాలా? అని ఆలోచించటం మొదలు పెట్టాను. శిరీష్ అయితే ఓవర్ లోడ్ కారణంగా సరిగా దృష్టిపెట్టలేకపోతున్నానని అన్నాడు. దీంతో వర్క్ అంతా స్ట్రీమ్ లైన్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఇండస్ట్రీలో సక్సెస్ ఉంటేనే వాల్యూ ఉంటుంది. చేతిలో ఏ సినిమాలున్నాయి, ఎలాంటి రిజల్ట్ తెచ్చుకోవాలని ఆలోచించటం మొదలు పెట్టాను. కానీ అదే సమయంలో శంకర్ గారి ఇండియన్-2 రిలీజైంది. దాని ఫలితమేంటో తెలిసిందే. దీంతో మళ్లీ గేమ్ చేంజర్ మీద శంకర్ గారితో డిస్కషన్లు పెట్టాను. ఆ సినిమా రిజల్ట్ నాకు, చరణ్‌కు, శంకర్ గారికి ఎంత ముఖ్యమో చెబుతూ.. వర్క్ చేస్తూ వచ్చాం. ఈ సినిమాలో ప్రేక్షకులు విజిల్స్ కొట్టే మూమెంట్స్ చాలానే ఉంటాయి. మూడు, నాలుగున్నరేళ్ల ఎమోషన్స్‌కు మరో మూడు నాలుగురోజుల్లో ఫలితం రాబోతుంది. సంక్రాంతికి గేమ్ చేంజర్‌తో పాటు సంక్రాంతికి వస్తున్నాం నాకు కమ్ బ్యాక్ ఫిల్మ్స్ అని నమ్మకంతో ఉన్నాను" అని రాజు తెలిపాడు.

# డాకు మహారాజ్ ప్యాన్ ఇండియా ప్లానింగ్




బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన డాకు మహారాజ్ ట్రైలర్ చూశాక అందరికీ వచ్చిన సందేహం ఒకటే. ఇంత గ్రాండ్ విజువల్స్, స్టయిలిష్ యాక్షన్ పెట్టుకుని కేవలం తెలుగుకే ఎందుకు పరిమితం చేస్తున్నారని. అది నిర్మాణ సంస్థ సితారకు వినిపించింది కాబోలు తమిళ, హిందీలోనూ సమాంతరంగా జనవరి 12నే విడుదల చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. సినిమాలో ఉన్న మాస్ కంటెంట్ భాషతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే అవకాశం ఉండటంతో దానికి అనుగుణంగా నిర్ణయం మార్చుకున్నట్టు తెలిసింది. అంటే ఫ్యాన్స్ కి ట్రిపుల్ బొనాంజా అన్నమాట. ఇవాళో రేపో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఒకరకంగా ఇది మంచి నిర్ణయమే. ఎందుకంటే డాకు మహారాజ్ క్యాస్టింగ్ అలా ఉంది. యానిమల్ నుంచి ఫేమ్ తెచ్చుకున్న బాబీ డియోల్ మరోసారి పవర్ ఫుల్ విలన్ రోల్ నీ దక్కించుకుంది ఇందులోనే. రవి కిషన్, షైన్ టామ్ చాకో లాంటి ఆర్టిస్టులు మరో ప్లస్. తమన్ సంగీతానికి ఆల్రెడీ అన్ని భాషల్లో గుర్తింపు ఉంది కాబట్టి మార్కెటింగ్ పరంగా ఆ అంశం ఉపయోగపడుతుంది. గతంలో అఖండ, భగవంత్ కేసరిలకు సైతం ఒకే సమయంలో బాలీవుడ్ రిలీజ్ చేయాలనుకున్నారు కానీ సాధ్యపడలేదు. డాకు మహారాజ్ తో మొదలుపెడితే అఖండ 2తో కొనసాగించవచ్చు. బాలయ్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్, బిజినెస్ తో డాకు మహారాజ్ వస్తోంది. బందిపోట్ల అంతం చూసే నాయకుడిగా, ఆపదలో ఉన్న జనాలకు రక్షకుడిగా ఇందులో డిఫరెంట్ షేడ్స్ ఉండబోతున్నాయి. శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా, ప్రగ్య జైస్వాల్, చాందిని చౌదరి ఇలా ప్రాధాన్యమున్న మహిళా పాత్రలు చాలానే ఉన్నాయి. గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాంతో పాటు హిందీ, తమిళంలో ఇతర సినిమాల నుంచి చెప్పుకోదగ్గ పోటీ ఉన్నప్పటికీ డాకు మహారాజ్ కంటెంట్ పట్ల మేకర్స్ చాలా ధీమాగా ఉన్నారు. బాలకృష్ణని ఎప్పుడూ చూడనంత శక్తివంతంగా చూపించమని నిర్మాత నాగవంశీ చెప్పిన మాటలు అంచనాలు అమాంతం పెంచేశాయి.




# 'పుష్ప-2' ఇంత పెద్ద ఘనత సాధించినా

పదేళ్ల ముందు బాహుబలి ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ రికార్డులన్నింటినీ బద్దలు కొట్టేసినపుడు తెలుగు సినీ ప్రియులు ఎంతగానో సంబరాలు చేసుకున్నారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఆ సక్సెస్‌ను ఎంతగా ఓన్ చేసుకుంది. అందరు హీరోల అభిమానులు కూడా ఏ భేదాలు లేకుండా ఆ సినిమా విజయాన్ని ఆస్వాదించారు. బాహుబలిని ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమాగా ఫీలయ్యారు. బాహుబలి-2 దీన్ని మించి సక్సెస్ అయినపుడు కూడా అందరిదీ అదే ఫీలింగ్. ఇది తెలుగు సినిమా అని గర్వంగా చెప్పుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా అంతర్జాతీయ స్థాయిలో సంచలనం రేపి, లెటజెండరీ హాలీవుడ్ ఫిలిం మేకర్ల ప్రశంసలు అందుకున్నపుడు.. రెండు ఆస్కార్ అవార్డులు గెలిచినపుడు కూడా ఆ ఘనతల గురించి మెజారిటీ తెలుగు వాళు గర్వంగా చెప్పుకున్న వాళ్లే. కానీ ఇప్పుడు 'పుష్ప-2' సక్సెస్ విషయంలో మాత్రం ఈ పరిస్థితి లేకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయం. పుష్ప-2 తాజాగా 'బాహుబలి-2' వసూళ్లను దాటి ఆల్ టైం ఇండియన్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచినట్లు నిర్మాతలు ప్రకటించారు. కానీ ఇంత పెద్ద విజయాన్ని ఇటు ఇండస్ట్రీ కానీ.. అటు అభిమానులు కానీ సెలబ్రేట్ చేసే పరిస్థితి లేదు. సంధ్య థియేటర్ ఘటన వల్ల 'పుష్ప-2' టీమే తమ సినిమా సాధిస్తున్న ఏ ఘనతనూ సెలబ్రేట్ చేసే పరిస్థితి లేకపోయింది. మరోవైపు అల్లు అర్జున్ అరెస్టు తదనంతర పరిణామాలతో ఇండస్ట్రీ కూడా ఈ సినిమా విషయంలో వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. సెలబ్రేషన్స్ లేకపోయినా.. పుష్ప-2 సాధించిన ఘనత గురించి ఎవరూ మాట్లాడట్లేదు. అల్లు అర్జున్ మీద కొన్ని కారణాల వల్ల పెరిగిన నెగెటివిటీ వల్లో.. లేదంటే ఉత్తరాదిన మాత్రం ఇరగాడేసి, తెలుగు రాష్ట్రాల్లో కొంత వరకు అండర్ పెర్ఫామ్ చేయడం వల్లో.. ఇలా పుష్ప-2 ఘనత గురించి ఎవరూ గొప్పగా మాట్లాడకపోవడానికి కారణాలు అయితే చాలానే కనిపిస్తున్నాయి. ఏదేమైనా ఇంత పెద్ద సక్సెస్ సాధించి కూడా ఇటు పుష్ప-2 టీం కానీ.. అటు ఇండస్ట్రీ కానీ.. మరోవైపు అభిమానులు కానీ.. ఈ ఘనత గురించి మాట్లాడకపోవడం.. సెలబ్రేషన్స్ లేకపోవడం మాత్రం విచారించాల్సిన విషయమే.

# వింటేజ్ వెంకీని తెలివిగా వాడుకున్నారు



జనవరి 14 విడుదల కాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్లకి సంబంధించిన ఏ చిన్న అంశాన్ని వదలకుండా పబ్లిసిటీ విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి తీసుకుంటున్న జాగ్రత్తలు హైప్ ని పై స్థాయికి తీసుకెళ్తున్నాయి. బడ్జెట్, స్కేల్ పరంగా పండగ సినిమాల్లో చివరిగా ఉన్నది కాస్తా ఇప్పుడు గట్టి పోటీ అనుకునే దాకా వచ్చింది. థియేటర్లు తక్కువగా ఉన్న కొన్ని సి సెంటర్లలో ఇది కూడా కావాలని బయ్యర్లు డిమాండ్ చేస్తున్నారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలతో కలిసి స్టేజి మీద వెంకీ మామ వేసిన స్టెప్పులు హోరెత్తిపోయాయి. ఇక్కడితో ఆగలేదు అనిల్ రావిపూడి. పాటల రిలీజ్ టైంలో వెరైటీ ప్రోమోలు కట్ చేయించి వదిలడం బాగా సక్సెస్ కావడంతో ఇప్పుడు రీల్స్ బాట పట్టాడు. వెంకటేష్ క్లాసిక్ సాంగ్స్ ని వాడుకుంటూ ప్రత్యేకంగా షార్ట్ వీడియోస్ చేయించాడు. ముందు జాగ్రత్తగా షూటింగ్ టైంలోనే చిత్రీకరించి సిద్ధంగా పెట్టుకోవడం ఉపయోగపడుతున్నాయి. ఎప్పుడో సూర్య ఐపీఎస్ లోని ఇళయరాజా పాటని చిన్న బిట్ గా షూట్ చేయడం అనిల్ టేస్ట్ కి నిదర్శనం. ఇంతకు ముందు బొబ్బిలిరాజా, జయం మనదేరా, చంటి గెటప్స్ ని టీమ్ తో వేయించి చేసిన ఇంటర్వ్యూ ముందు ట్రోలింగ్ అయినా తర్వాత సూపర్ హిట్ కొట్టింది. ఇంతగా వింటేజ్ వెంకటేష్ ని వాడుకున్న దర్శకులు ఈ మధ్య కాలంలో లేరు. ఎఫ్2, ఎఫ్ 3 టైంలోనూ ఇంత క్రియేటివిటీ చూపించలేదు కానీ ఇప్పుడు మాత్రం ప్రమోషన్లు డిజైన్ చేసిన విధానం మంచి ఫలితాలు ఇస్తోంది. పండగ బరిలో చివరిగా దిగుతున్న సంక్రాంతికి వస్తున్నాం కన్నా ముందే డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ టాక్స్ వచ్చేస్తాయి కాబట్టి దానికి అనుగుణంగా అప్పటికప్పుడు ప్లానింగ్ మార్చుకునే వెసులుబాటు వెంకీ టీమ్ కు ఉంది. నిన్న వచ్చిన ట్రైలర్ కి స్పందన బాగుంది. ఇంకో వారం పాటు ఫ్యాన్స్ ని ఉక్కిరిబిక్కిరి చేసేలా ఇలాంటి రీల్స్, వీడియోలు, ప్రోమోలు బోలెడు రాబోతున్నాయట.

# నయనతారతో 'చంద్రముఖి' గొడవ ఉత్తిదే



గత ఏడాది నెట్ ఫ్లిక్స్ లో నయనతార బియాండ్ ది ఫెయిరీ టైల్ డాక్యుమెంటరీ విడుదల సమయంలో ఆమెకు, నటుడు నిర్మాత ధనుష్ కు ఎంత వివాదం రేగిందో చూశాం. నానుమ్ రౌడీ తాన్ కంటెంట్ వాడుకునే విషయంలో వ్యవహారం కోర్టుకు వెళ్లగా అతన్ని తీవ్రంగా విమర్శిస్తూ నయన్ పెట్టిన సోషల్ మీడియా పోస్టులు దుమారం రేపాయి. తన కెరీర్ ప్రారంభం నుంచి పెళ్లి దాకా గంటన్నర వీడియోలో మొత్తం చెప్పాలనుకున్న నయనతార ఆలోచన ఆశించిన అద్భుతాలు చేయలేకపోయినా ధనుష్ వేసిన కేసు వల్ల ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోందనేది చెన్నై వర్గాల కథనం. ఇక్కడితో అయిపోలేదు. కొద్దిరోజుల క్రితం చంద్రముఖి నిర్మాతలు తమ ఫుటేజ్ ని డాక్యుమెంటరీలో వాడుకున్నందుకు గాను 5 కోట్ల రూపాయలు డిమాండ్ చేశారనే వార్త మీడియా వర్గాల్లో తెగ చక్కర్లు కొట్టింది. నయన్ కు మరో తలనొప్పి వచ్చిందని ఫ్యాన్స్ ఫీలయ్యారు. తీరా చూస్తే అదంతా ఉత్తిదేనని తెలిసింది. షూటింగ్ టైంలోనే చంద్రముఖి నిర్మాతలైన శివాజీ ప్రొడక్షన్స్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (నిరభ్యంతర పత్రం) తీసుకున్న నయనతార బృందం వాళ్ళ అనుమతితోనే కొన్ని విజువల్స్ వాడుకుంది. అవే ఫెయిరీ టెయిల్ లో కనిపించాయి. అంతే తప్ప పుకార్లలో చెప్పుకున్నట్టు ఎలాంటి నష్టపరిహారం డిమాండ్ చేయలేదు. అయినా చంద్రముఖి నిర్మాత సీనియర్ నటుడు ప్రభు. తన తండ్రి పేరు మీద స్థాపించిన బ్యానర్ నుంచి అవసరం లేని వివాదాలు కోరి తెచ్చుకునే ఉద్దేశంలో లేరు. పైగా కొన్ని సెకండ్ల వీడియోల కోసం అంత రాద్ధాంతం ఎందుకు చేస్తారని, అడగ్గానే సర్టిఫికెట్ ఇచ్చిన సందర్భాన్ని ఫ్యాన్స్ గుర్తు చేస్తున్నారు. ఏదైతేనేం కథ సుఖాంతం అయ్యింది కానీ ధనుష్ తో రచ్చ మాత్రం ఇంకా క్లైమాక్స్ కు వచ్చినట్టు లేదు. ఇన్ని కాంట్రావర్సీలు, డిస్కషన్లు జరిగినా సదరు డాక్యుమెంటరీ మాత్రం ఆన్ లైన్ సెన్సేషన్ కాలేకపోయింది. డ్రామా లేని నటీనటుల ప్రైవేట్ జీవితాల మీద ప్రేక్షకుల ఆసక్తి తక్కువగానే ఉంటుంది.

Printed & Published Owned by, B.Srinivas,H No:6-3-439,Kishan Nagar,Karimnagar, Telangana,505001.Printed at Sri Balaji Printing Press.
H No. 4-4-55, Tilak Road, Karimnagar.(TS). RNI No: APTEL/2006/19056, Cell : 63055 84064, Mail: tarajyothi999@gmail.com